PRGI Regd. No : APTEL/26/A0819



నేటిపత్రిక

# ప్రజాసీమ

జాతీయ తెలుగుదినపత్రిక

విలేకరులు కావలెను.

నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ
పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న
నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు
నియోజకవర్గ ఇన్‌చార్జులు,
మండల విలేకరులు కావలెను

సంప్రదించవలసిన నెంబర్లు
8074596109, 9676747256

ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 56 | శుక్రవారం 5, జూన్ 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari



## రాజంపేట మున్సిపాలిటీలో

# ఎవరు పోటీ?



**-ఈసారి రిజర్వేషన్ తో మారానున్న లెక్కలు,,**
**-వైసిపి,కూటమి హోరాహోరి తప్పదు అంటున్న ప్రజలు**
**-గత సార్వత్రిక ఎన్నికల్లో స్వల్ప మెజార్టీ లో టిడిపి**
**-బలమైన నేతపై టిడిపి కన్ను**



రాజంపేట (ప్రజా సీమ) రాష్ట్రంలో అత్యంత ప్రత్యేకమైన మున్సిపాలిటీగా గుర్తింపు పొందిన రాజంపేట మున్సిపాలిటీ పై జెండా ఎగరవేసేందుకు అటు కూటమి ప్రభుత్వంలో పార్టీ లతో పాటు ప్రతిపక్ష వైఎస్ఆర్సిపి పార్టీ ఇప్పటి నుండే పక్కా ప్రణాళికతో ముందుకు వెళు తున్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండడం మొన్న జరిగిన సార్వత్రిక ఎన్నికలలో రాజంపేట మున్సిపాలిటీ పరిధిలో కూటమి తరుపున టిడిపి పార్టీకి స్వల్ప మెజార్టీ రావడం, అధికారం ఉండడం, తెలుగుదేశం పార్టీకి మున్సిపాలిటీ పరిధిలో మంచి ఓటు బ్యాంకు ఉండడంతో ఆశా వహులు అధికమయ్యారు . అయితే ఆశ పడే వారికి అవకాశం దక్కాలంటే అన్నీ కలిసి రావాలి అనే సామెత మాదిర ఆశపడే వారంతా ఓసి సామాజిక వర్గం వారు కావడం, గతంలో కూడా ఈ మున్సిపాలిటీలో ఓసి నే ఉండడంతో ఈసారి సమీకరణాలు మారితే మాత్రం అందరి ఆశలు గల్లంతయ్యే అవకాశం మెండుగా ఉందని విశ్వసనీయ సమాచారం. ముందుగా అధికారంలో కూటమి ప్రభుత్వం ఉండడంతో రాజంపేట మున్సిపాలిటీలో పాగా వేసే అవకాశం కూటమిలో తెలుగుదేశం పార్టీకి అధిక అవకాశాలు ఉన్నాయి. ఎందుకంటే టిడిపికి మున్సిపాలిటీ పరిధిలో మంచి క్యాడర్ ఉండడం, మున్సిపాలిటీపై ఇప్పటికే ప్రత్యేక దృష్టి పెట్టడం, దీనికి తోడు అధికారంలో ఉండడం, టిడిపి ఇప్పటికే మున్సిపాలిటీ పరిధిలో ఎన్నికల మూడ్ లో ముందుకు వెళ్తుండడంతో కూటమి లో టిడిపికే ఎక్కువ అవకాశాలు ఉన్నాయనీ పలువురు తెలియజేస్తున్నారు. అంత తేలికగా ఉండదు,,కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నా ప్రతిపక్ష పార్టీ వైసీపీకి మున్సిపాలిటీ పరిధిలో తిరుగులేని మద్దతు ఉంది. ఇప్పటికే మున్సిపల్ చైర్మన్ గా వైసిపి నాయకులు ఉండడం, మెజార్టీ సభ్యులు వైసీపీకి ఉండడంతో పాటు గడచిన ఎన్నికలలో రాజంపేటలో టిడిపి కి స్వల్ప మెజార్టీ వచ్చినా గెలుపు మాత్రం నియోజకవర్గంలో వైసిపి దే కావడం గమనించాల్సిన విషయం. అలాగే రాజంపేట పట్టణ పరిధిలో వైసిపి టిడిపి మధ్య పోరు ఈసారి మాత్రం గట్టిగా ఉండే అవకాశాలు ఉన్నాయి అనే విషయం స్పష్టంగా అర్థమవుతుంది. ఆషామాషీ గా అయ్యేది కాదు రాజంపేట మున్సిపాలిటీలో జెండా పాతాలంటే ఆషామాషీగా అయ్యే పని కాదు. ఎందుకంటే వైసీపీ తరఫున అటు ఆర్థికంగా, సామాజికంగా, స్థానికంగా బలమైన నాయకుని చైర్మన్ అభ్యర్థిగా ప్రకటించడం ఖాయం. అలాగే తెలుగుదేశం పార్టీ తరఫున కూడా ఆర్థికంగా, సామాజికంగా, స్థానికంగా బలంగా ఉంటూ గెలుపు రాజకీయం చేసే వ్యక్తునీ, దాదాపు 32 వార్డులను మేనేజ్ చేయగల అభ్యర్థిని రంగంలోకి దించితే మాత్రం పోటీ హోరాహోరీగా ఉన్నా , అన్ని అవకాశాలు కలిసి వచ్చి గెలుపు అవకాశం కూడా టిడిపికి దక్కే అవకాశం ఉంది. కూటమినేతల తీరుపైనే అనుమానాలుముఖ్యంగా రాజంపేట మున్సిపాలిటీలో టిడిపి వైసిపి మధ్య పోరుతో పాటు కూటమి లో భాగస్వాములైన బీజేపీ,జనసేన పార్టీలు సహకరిస్తే గెలుపు నల్లేరు మీద నడకే. అయితే ఇప్పుడు అవకాశ వాద రాజకీయాలకు అడ్డాగా మారిన ప్రస్తుత పరిస్థితుల్లో ఏ నాయకుడు ఎవరిని సంప్రదిస్తున్నారు అనేది అర్థం కాని పరిస్థితి ఎలా తయారయింది. ఎందుకంటే కూటమిలో కొంతమంది నాయకులు పార్టీల భవిష్యత్తు కంటే వ్యక్తిగత ప్రయోజనాలకు, స్వార్థ ప్రయోజనాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుండడం, కూటమిలో ఉంటూనే ప్రతిపక్ష పార్టీల నాయకులతో చట్టపట్టలేచుకుని తిరుగుతూ పైకి కూటమి లోపల తమకు నచ్చని వారికి ఓటమి వచ్చేలా ముందుకు సాగుతుండడంతో రాజంపేట మున్సిపాలిటీ ఎన్నికల్లో మాత్రం సరికొత్త చిత్ర విచిత్ర రాజకీయాలను చూడబోతున్నామని తెలియజేస్తున్నారు. మొత్తానికి ఈసారి చైర్మన్ గిరి రిజర్వేషన్ మారే అవకాశం ఉంటే మాత్రం ఆ తెలుగుదేశం నాయకుడు ఎవరా అని చర్చ మొదలైంది. ఆశావహులు ఉన్నా, అవకాశం దక్కాలంటే మాత్రం అదృష్టం ఉండాల్సిందే.

---

## పర్యావరణ పరిరక్షణకు

# సైకిల్ వినియోగం

**- ప్రజలకు చంద్రబాబు విజ్ఞప్తి**



అమరావతి, జూన్ 4 : జూన్ 5వ తేదీ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరు సైకిల్ వినియోగించాలని సీఎం చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. శుక్రవారం విశాఖపట్నంలో జరిగే ఒక కార్యక్రమంలో ఆయన పాల్గొననున్నారు. ఆ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు నాయుడు సైకిల్‌పై వెళ్లనున్నారు. పర్యావరణ హితమైన సైకిల్ వాడకాన్ని ప్రోత్సహించేందుకు సీఎం చంద్రబాబు ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రజలు, పార్టీ నేతలతోపాటు ప్రభుత్వంలో పని చేసే వారంతా శుక్రవారం సైకిల్‌పై ప్రయాణించి పర్యావరణ పరిరక్షణకు సంకల్పం తీసుకోవాలని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. జూన్ 5వ తేదీ పర్యావరణ దినోత్సవం. ఈ సందర్భంగా గురువారం ఆయన తన ఎక్స్ ఖాతా వేదికగా స్పందించారు. ఆయన ఏమన్నారంటే.. 'రేపు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అందరం కలిసి ఒక సంకల్పం చేద్దాం. భూమి మన ఇల్లు? ప్రకృతి మన జీవనాధారం. పర్యావరణాన్ని రక్షించుకోవడం మన బాధ్యత. సహజ వనరులను కాపాడుకుంటూ, గాలి, నీరు, నేలను కలుషితం కాకుండా అందరూ కృషి చేద్దాం. పచ్చదనం పెంపు, ఇంధన వనరులు పొదుపుగా వినియోగించడం అవసరం. అందులో భాగంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జూన్ 5న సైకిళ్లు, ఈ -సైకిళ్లపై ప్రయాణిద్దాం. ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటుదాం. రేపటి నా విశాఖ పర్యటనలో నేను సైకిల్‌పై ప్రయాణించి పర్యావరణ పరిరక్షణ సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తాను. అంతా సహకరించాలని, మంచి కార్యక్రమానికి కలిసి రావాలని కోరుతున్నాను' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# ప్రజలను నిండా ముంచిన కూటమి ప్రభుత్వం

## - హామీల అమలులో చేతులెత్తేసిన సీఎం చంద్రబాబు
## - వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ విమర్శలు





రామసముద్రం (ప్రజా సీమ) : మండల కేంద్రంలోని చెక్ పోస్ట్ కూడలి నందు తలపెట్టిన నిరసన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైసిపి నియోజకవర్గం సమన్వయకర్త ఎన్.నిస్సార్ అహ్మద్,మండల కన్వీనర్ కేశవరెడ్డిలు హాజరయ్యారు.ముందుగా నిసార్ అహ్మద్ కు మండల నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున ఘనస్వాగతం పలికారు.అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళుఅర్పించారు.అనంతరం వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు ఎన్నికల సమయంలో వందలాది హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం రెండేళు పూర్తయినా వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మండిపడ్డారు.మాజీ ముఖ్యమంత్రి,వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు కార్యక్రమంలో భాగంగా భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం కూటమి ప్రభుత్వం ఇచ్చిన మేనిఫెస్టోను తగలబెట్టారు.ప్రతి ఇంటిలో ఉన్న ఆడబిడ్డలకు ప్రతి నెల ఇస్తానన్న 1500 రూపాయలు ఇంతవరకు ఇవ్వలేదని వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఎస్.నిసార్ అహ్మద్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రజలు అంతా గమనిస్తున్నారని గుర్తు చేశారు.నాయకులు,ప్రజలు,కార్యకర్తలు బస్టాండ్ కూడలిలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన వ్యక్తం చేశారు.అనంతరం ఎన్నికల సమయంలో ప్రజలకు చూపించిన కూటమి మేనిఫెస్టోతో పాటు బాబు షూరిటీ -- భవిష్యత్తుకు గ్యారంటీ పేరుతో ఇచ్చిన హామీ పత్రాలను దహనం చేశారు.నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు,నిరుద్యోగ భృతి,మహిళలకు ఆర్థిక భరోసా,రైతుభరోసా,సామాజిక సంక్షేమ పెన్షన్ల అమలు వంటి అంశాల్లో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు.వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను నిలిపివేయడంతో పాటు కొత్తగా ఇచ్చిన హామీలను కూడా నెరవేర్చకుండా ప్రజలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు.ఎన్నికల సమయంలో చెప్పిన మాటలకు,అధికారంలోకి వచ్చిన తర్వాత చేస్తున్న పనులకు ఏమాత్రం సంబంధం లేదని,ఇది ప్రజలకు చేసిన రాజకీయ మోసం మరియు వెన్నుపోటు అన్నారు.ప్రజల విశ్వాసాన్ని ద్రోహం చేసిన ఈ ప్రభుత్వానికి రానున్న రోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే వరకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజల తరఫున పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సిహెచ్ రామచంద్రారెడ్డి,ఎంపీపీ వెంకటరమణా రెడ్డి,రాధా రెడ్డి,సి హెచ్ ప్రకాష్,తిమ్మారెడ్డి,వైఎస్సార్‌సీపీ మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి వి.ఎస్.రెడ్డి,గెవన్న,సుబ్బా రెడ్డి,జయరామి రెడ్డి,రమణారెడ్డి బుడ్డారెడ్డి,తిప్పరాజు,సుధాకరరెడ్డి,ఉదయ్ శంకర్ రెడ్డి,దొడ్డిపల్లి ఆనంద,మండల యూత్ అధ్యక్షులు బాలాజీ,గోళ్ల ఎల్లి వెంకటప్ప,రమేష్,నాగప్ప,గురప్ప,ఈశ్వర్,మంజునాథరెడ్డివాలి,రెడ్డీ రెడ్డిశేఖర్,తిమ్మయ్య,యువజన విభాగం అధ్యక్షుడు బాలాజీ,గ్రానైట్ మహేష్,ఉపాధ్యక్షులు కృష్ణప్ప,బయ్యారెడ్డి,మండల మైనార్టీ అధ్యక్షులు సర్దార్ భాష,విష్ణువర్ధన్ రెడ్డి,ఇమ్రాన్,శంకరనాయక్,మాలేపాడు చలపతి నాయకులు,కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# వైసీపీ నిరసన కార్యక్రమాలు డైవర్షన్ పాలిటిక్స్ లో భాగమే : పంతగాని నరసింహ ప్రసాద్.




రైల్వే కోడూరు (ప్రజాసీమ):రైల్వే కోడూరు పట్టణంలో రాష్ట్ర టీడీపీ సాంస్కృతిక శాఖ సమాఖ్య అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్, మాజీ ఉపసర్పంచ్ నార్జాల హేమరాజ్, వార్డ్ మెంబర్ పోతురాజు నవీన్ సంయుక్తంగా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పంతగాని నరసింహ ప్రసాద్ మాట్లాడుతూ, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం విజయవంతంగా రెండు సంవత్సరాల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌లకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు అందిస్తున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను చూసి వైసీపీ నాయకులు తట్టుకోలేక నిరసన కార్యక్రమాల పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం, వారి ఆరోగ్య సంక్షేమానికి చర్యలు తీసుకోవడం వెన్నుపోటు ఎలా అవుతుందని ప్రశ్నించారు. గత వైసీపీ ప్రభుత్వం “నవరత్నాలు” పేరుతో ప్రజలను నవ మోసాలు చేసి చివరకు కేవలం 11 ఎమ్మెల్యే స్థానాలకు పరిమితమైందని ఎద్దేవా చేశారు.యువగళం పాదయాత్ర ద్వారా యువత సమస్యలను తెలుసుకున్న మంత్రి నారా లోకేష్, రాష్ట్రానికి భారీ పెట్టుబడులు తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. పెట్టుబడుల ద్వారా లక్షలాది ఉద్యోగ అవకాశాలు సృష్టించి యువత భవిష్యత్తును బలోపేతం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ఈ అభివృద్ధిని చూసి ఓర్వలేక వైసీపీ నాయకులు అనవసర ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు.గత వైసీపీ పాలనలో నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి సామాన్య ప్రజలు, మహిళలు, యువత తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని గుర్తుచేశారు. ముఖ్యంగా దళితులకు అందుతున్న 17 సంక్షేమ ప్రయోజనాలను నిలిపివేసి వారిని నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. ఇప్పుడు ఆ విషయాలన్నింటినీ మరిచి కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేయడం డైవర్షన్ రాజకీయాలేనని అన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , మంత్రి నారా లోకేష్ మరియు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నారని, వారి వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాదని స్పష్టం చేశారు.నార్జాల హేమరాజ్, పోతురాజు నవీన్ మాట్లాడుతూ, గత వైసీపీ ప్రభుత్వ పాలనతో విసిగిపోయిన ప్రజలు ఎన్‌డీఏ కూటమికి పట్టం కట్టారని తెలిపారు. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ నాయకత్వంపై ప్రజలు విశ్వాసం ఉంచారని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలనే వైసీపీ వెన్నుపోటుగా చిత్రీకరించడం విడ్డూరంగా ఉందన్నారు.కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలలో 90 నుంచి 95 శాతం వరకు అమలు చేసిందని తెలిపారు. రైల్వే కోడూరులో సుమారు రూ.60 లక్షల వ్యయంతో గుంజన ఏరుకు రక్షణ గోడలు, రూ.6.50 కోట్లతో వంతెన నిర్మాణ పనులు, సుమారు రూ.4 కోట్లతో పట్టణ పరిధిలో రోడ్ల అభివృద్ధి పనులు చేపట్టడం ప్రభుత్వ అభివృద్ధి దృక్పథానికి నిదర్శనమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మల్లెం హేమంత్ కుమార్‌తో పాటు ఇతర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# ఎస్.ఎస్.సి రీ-వెరిఫికేషన్ ఫలితాల్లో సత్తాచాటిన నారాయణ విద్యార్థిని

## - 598 మార్కులతో వి.రిషితకు రాష్ట్రస్థాయిలో రెండో ర్యాంక్





మదనపల్లె (ప్రజా సీమ) : ఏపీ ప్రభుత్వం విడుదల చేసిన రీ-వెరిఫికేషన్ ఫలితాల్లో అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లి పట్టణంలోని నారాయణ పాఠశాల విద్యార్థిని వి.రిషిత 600 మార్కులకుగాను 598 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో రెండవ స్థానంలో నిలిచింది.ఈ నేపథ్యంలో గురువారం నారాయణ విద్యాసంస్థల డిజిఎం కొండలరావు తిరుపతిలో విద్యార్థిని రిషితకు పుష్పగుచ్ఛం అందజేసి ప్రత్యేకంగా అభినందించారు.ఫలితాలు ఏవైనా నారాయణ విద్యార్థుల ప్రభంజనం సృష్టిస్తున్నారని,నారాయణ విద్యాసంస్థలు అవలంబిస్తున్న విద్యా ప్రమాణాలే ఈ ఫలితాలకు నిదర్శనమని వెల్లడించారు.అంతకుముందు పాఠశాలలో ఆవరణంలో ఏజీఎం ఫణికుమార్,ప్రిన్సిపాల్ షఫీల ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం విజయోత్సవ సంబరాల జరుపుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేలో విడుదలైన పదవ తరగతి 2026 ఫలితాల్లో రిషిత 596 మార్కులు సాధించిందని,అయితే సదరు విద్యార్థిని పూర్తి విశ్వాసంతో రీ-వెరిఫికేషన్ దరఖాస్తు చేసుకోగా మరో రెండు మార్కులు సాధించి రాష్ట్రస్థాయి రెండో ర్యాంక్ కైవసం చేసుకోవడం గర్వకారణమన్నారు.సదురు విద్యార్థిని చేతిరాత ఎంతో అందంగా,ఆకర్షణీయంగా ఉంటుందన్నారు.ఈ ఫలితాల వెనుక ఉపాధ్యాయుల నిర్విరామ కృషి,విద్యార్థులు కఠోర శ్రమ,తల్లిదండ్రుల సహకారం,పాఠశాల యాజమాన్యం ప్రోత్సాహం ఎంతో ఉందన్నారు.తమ పాఠశాలలో అత్యుత్తమ విద్యా బోధనతోపాటు క్రీడలు,యోగ,సామాజిక స్పృహ వంటి అంశాలపై ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామన్నారు.సరళతర విద్యా బోధన,నిర్దిష్ట ప్రణాళిక మా విజయ రహస్యమన్నారు.జెఈఈ మెయిన్స్,అడ్వాన్స్ ఫలితాలలో నారాయణ విద్యార్థుల ప్రభంజనం సృష్టించారని వారు హర్షం వ్యక్తం చేశారు.ఇదే స్ఫూర్తితో పనిచేసి భవిష్యత్తులో మరింత మెరుగైన ఫలితాల సాధనకు కృషి చేస్తామని వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్.ఐ ఆంజనేయులు,కో-ఆర్డినేటర్ రెడ్డి శేఖర్,ఏఓ సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రెండేళ్లలో కూటమి ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలం

## -పుల్లంపేట లో వెన్నుపోటు రెండేళ్లు కార్యక్రమం











పుల్లంపేట,(ప్రజా సీమ): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న ఎన్నికల్లో ఇచ్చిన అమలు చేయకపోవడంతో దానికి నిరసనగా ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు కార్యక్రమంలో భాగంగా గురువారం ఉదయం పుల్లంపేట మెయిన్ నేషనల్ హైవే ప్రక్కన ఉన్న వైయస్సార్ విగ్రహం వద్ద, ప్లకార్డులు చూపిస్తూ, గతంలో కూటమి ప్రభుత్వం ఎన్నికల ఇచ్చిన మేనిఫెస్టోను , బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ బాండ్లను చూపిస్తూ అనంతరం వాటిని చించి కాల్చేసి వైసీపీ నాయకులు నిరసన తెలియచేసారు. కార్యక్రమంలో ముఖ్య అతిధిగా వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, కోడూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యుల కొరముట్ల శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వినర్ ముస్తాక్,జడ్పీటీసీ రాంనాథం,సుదర్శన్ రెడ్డి,స్టేట్ జాయింట్ సెక్రటరీ మడగలం శ్రీను,అన్నమయ్య జిల్లా యువజన విభాగం అధ్యక్షులు శివారెడ్డి,నళినిరెడ్డి,మురే శంకర్ రెడ్డి,సినియర్ నాయకులు మాదినేని వెంకట్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు కనీస అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరుచుకోవాలి

## - జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ కె.సుబ్రహ్మణ్యం సూచనలు





మదనపల్లె (ప్రజా సీమ) : నిపుణ్ భారత్ మిషన్ లక్ష్యాలకు అనుగుణంగా విద్యార్థుల తరగతి స్థాయిని బట్టి కనీస అభ్యసన సామర్థ్యాల పెంపుదలకు ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ కె.సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు.గురువారం జిల్లా వ్యాప్తంగా ఒకటి,రెండు తరగతులకు బోధిస్తున్న ఉపాధ్యాయుల కోసం ఆరు కేంద్రాల్లో నిర్వహిస్తున్న జ్ఞాన ప్రకాశ్ ఆరు రోజుల శిక్షణా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా మదనపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న శిక్షణా కేంద్రాన్ని డీఈఓ సందర్శించి ఉపాధ్యాయులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో తరగతి స్థాయికి అనుగుణంగా భాష మరియు గణిత సామర్థ్యాల పెంపుదలకు జ్ఞాన ప్రకాశ్ శిక్షణ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన తెలిపారు.శిక్షణలో నేర్చుకున్న అంశాలను పాఠశాలల్లో తప్పనిసరిగా అమలు చేసి,విద్యార్థి కేంద్రిత బోధనా విధానాల ద్వారా వారి నైపుణ్యాల అభివృద్ధికి ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని సూచించారు.ప్రతి పాఠశాల నుంచి ఒక ఉపాధ్యాయుడు తప్పనిసరిగా శిక్షణకు హాజరయ్యేలా చూడాల్సిన బాధ్యత సంబంధిత మండల విద్యాశాఖ అధికారులపై ఉందని ఆయన పేర్కొన్నారు.అలాగే శిక్షణా కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు కోర్సు డైరెక్టర్లు,సెంటర్ ఇన్‌చార్జీలు,డీఆర్‌పీలు సమన్వయంతో పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ జి.కరుణాకర్,కోర్స్ కో-ఆర్డినేటర్ ప్రభాకర్ రెడ్డి,సెంటర్ ఇన్‌చార్జి పద్మావతి,మదనపల్లె,నిమ్మనపల్లి,రామసముద్రం మరియు గుర్రంకొండ మండలాల నుంచి ఉపాధ్యాయులు,డీఆర్‌పీలు తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్సీపీ కుట్రలను తిప్పికొట్టాలి

**- స్థానిక సంస్థల ఎన్నికలకు పూర్తిస్థాయిలో సన్నద్ధం కావాలి**

**- టిడిపి 20వ యూనిట్ ఇంచార్జి యర్రబల్లి వెంకటరమణా రెడ్డి పిలుపు**



మదనపల్లె (ప్రజా సీమ) : త్వరలో జరుగబోవు మునిసిపల్ ఎన్నికలకు పూర్తిస్థాయిలో సన్నద్ధం కావాలని టిడిపి 20వ యూనిట్ ఇంచార్జి యర్రబల్లి వెంకటరమణా రెడ్డి పేర్కొన్నారు.గురువారం టిడిపి 20వ యూనిట్ ఇంచార్జి యర్రబల్లి వెంకట రమణా రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ సంస్థాగత సమావేశం జాతీయ అధ్యక్షులు,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబుల ఆదేశాల మేరకు మదనపల్లె శాసనసభ్యులు మహమ్మద్ షాజహాన్ బాషా సూచనలతో ప్రతినెలా నిర్వహించే పార్టీ సంస్థాగత సమావేశం ఘనంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఈ సమావేశంలో వార్డు అధ్యక్షులు,బూత్ ఇంచార్జిలు,బూత్ కో-కన్వీనర్లు,క్లస్టర్,కో-క్లస్టర్ ఇంచార్జిలు,నామినేటెడ్ పదవి దారులు,ప్రత్యేక ఆహ్వానితులు,ఐటీడీపీ,టీడీపీ బీసీ సాధికార సమితి నాయకులు పాల్గొని పార్టీ బలోపేతం,సభ్యత్వ నమోదు, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రచారం, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. ఈ సందర్భంగా యర్రబల్లి వెంకట రమణా రెడ్డి మాట్లాడుతూ సమీప భవిష్యత్తులో రానున్న స్థానిక మున్సిపల్ మరియు గ్రామపంచాయతీ ఎన్నికలలో కూటమి పార్టీలు సత్తా చాటేవిధంగా ప్రజలతో మమేకమై ముందుకు సాగాలన్నారు.ఇందులో భాగంగా ప్రతిపక్ష పార్టీల విమర్శలను ఎక్కడికక్కడ తిప్పికొడుతూ ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు.రెండేళ్ల కూటమి సంక్షేమ పాలనపై ప్రజలను చైతన్య పరచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బొమ్మిశెట్టి పురుషోత్తం,కంచెర్ల మల్లికార్జున నాయుడు,చిన్న రెడ్డప్ప,రాగినేని రఘుపతి నాయుడు,కాశీ శ్రీరామ్ వాల్మీకి,మంగళ ప్రభాకర్,ఇడగొట్టి రెడ్డిశేఖర్‌తో పాటు బూత్ కన్వీనర్లు,కో కన్వీనర్లు సుబ్బారెడ్డి,గువ్వల చంద్రశేఖర్ నాయుడు,రవి యాదవ్,అశోక్ యాదవ్,చందా భాస్కర్,శ్రీనివాసులు, శ్రీరాములు,పెద్ద రెడ్డప్ప,నాగార్జున,వహీద్ అజాం,రమణ యాదవ్,రామాంజలు నాయుడు,వార్డ్,బూత్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కర్ణాటక అభివృద్ధిలో డీకే శివకుమార్ పాత్ర అద్వితీయం

**- ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించడం శుభసూచకం**


**- టిడిపి యువనేత ప్రవీణ్ రాయల్ హర్షం**



మదనపల్లె (ప్రజా సీమ) : కర్ణాటక రాజకీయాలలో కింగ్ మేకర్ గా ప్రసిద్ధిగాంచిన డీకే శివకుమార్ తొలిసారి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించడం శుభపరిణామమని అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ యువనేత ప్రవీణ్ రాయల్ హర్షం వ్యక్తం చేశారు.బుధవారం ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన డీకే శివకుమార్ కి ప్రవీణ్ రాయల్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్ర అభివృద్ధిలో డీకే శివకుమార్ తనదైన పాత్ర పోషిస్తున్నారని,క్లిష్ట పరిస్థితుల్లో చాకచక్యంగా వ్యవహరించడం ఆయన నైజమని కొనియాడారు.తాను స్వయంగా ఆయనను పలుమార్లు కలిశానని,ఆత్మీయంగా పలకరించడం,హుందాతనంగా వ్యవహరించడం ఆయన గొప్పతనమని వివరించారు.గత ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు సంపూర్ణ సహకారం అందించి రాష్ట్ర అభివృద్ధికి తనవంతు కృషి చేశారన్నారు.అటు పార్టీ కార్యకర్తలకు,ఇటు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ అసలు సిసలైన ప్రజా నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్నారన్నారు.అటువంటి వ్యక్తి ముఖ్యమంత్రి కావడంతో కర్ణాటక రాష్ట్రం అభివృద్ధిలో సరికొత్త పుంతలు తొక్కడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# పండుగ వాతావరణంలో షేక్ ఎహాషాన్ వివాహ వేడుక

**వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నేత ఎస్.రెడ్డీ సాహెబ్**



మదనపల్లె (ప్రజా సీమ) : షేక్ మస్తాన్ సాహెబ్,షేక్ షబానా దంపతుల కుమారుడు షేక్ ఎహాషాన్ నిఖా వేడుక మదనపల్లె పట్టణం,ఎన్‌వీఆర్ కల్యాణ మండపంలో గురువారం ఘనంగా జరిగింది.ఈ వివాహ వేడుకకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివాహ వేడుకలు బంధువుల మధ్య అనురాగ,ఆప్యాయతలు పెంచుతాయన్నారు.అదేవిధంగా వివాహ వేడుకకు హాజరైన రాజకీయ ప్రముఖులు,ప్రజలను ఆయన ఆప్యాయంగా పలకరించారు.అనంతరం అందరితో కలిసి విందు భోజనం చేశారు.

# వికలాంగులకు వరం దివ్యాంగ శక్తి

**-తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు**

**-దివ్యాంగులకు ఇంటి వద్దనే బస్సు పాసుల పంపిణీ...**

**-దివ్యాంగులతో పాటు సహాయకుడి కూడా 50 శాతం రాయితీతో ప్రయాణం చేసే అవకాశం**










నందలూరు,(ప్రజా సీమ):ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు చేపట్టిన "దివ్యాంగ శక్తి" పథకం దివ్యాంగుల పాలిట వరంగా మారిందని తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు.గురువారం నాడు నందలూరు మండలం నందు పర్యటిస్తూ స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు అధికారులు మరియు పార్టీ నాయకులతో కలిసి దివ్యాంగులకు ఉచిత బస్సు పాసులను చమర్తి జగన్ మోహన్ రాజు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ నిస్వార్థంగా సేవ చేస్తున్న చంద్రబాబు గారు దారి చూపిస్తే దారిలోని చిన్నచిన్న గులకరాళ్ళను తొలగించి సహాయాన్ని సంపూర్ణం చేశామన్నారు.అంతేకాకుండా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు స్వయంగా దివ్యాంగులై ఇండ్ల వద్దకే వెళ్లి కావలసిన పత్రాలను సేకరించారన్నారు.అదేవిధంగా నియోజకవర్గ పార్టీ కార్యాలయం నుంచి ఆర్టీసీ అధికారులతో సమన్వయం చేసుకొని దివ్యాంగులకు పాసులను సకాలంలో అందేలా పనిచేయడం జరిగిందన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ దివ్యాంగులకు సమయంతో పాటు వ్యయ ప్రయాసలు కూడా తగ్గించామన్నారు. అంతేకాకుండా దివ్యాంగులతో పాటు ప్రయాణం చేసే సహాయకుడికి కూడా టికెట్లు 50 శాతం రాయితీ ఇవ్వడం జరుగుతుందన్నారు. అంతకుముందు దివ్యాంగులు మాట్లాడుతూ నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు దివ్యాంగులైన మాపై ప్రత్యేక చొరవ చూపి సొంత నిధులతో నియోజకవర్గ వ్యాప్తంగా ఒక్కో బస్ పాస్ కు 100 రూపాయలు చొప్పున చెల్లించి అందజేయడం పట్ల ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ పసుపులేటి ప్రవీణ్ కుమార్,మండల అధ్యక్షులు జంగంశెట్టి సుబ్బయ్య,మాజీ ఆర్టీసీ రీజనల్ చైర్మన్ నిద్దుల సుబ్బరాయుడు,టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎద్దుల సాగర్, పలువురు పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కూటమికి అమ్మ ఆశీర్వాదం ఉండాలి

**ఎల్లమ్మను దర్శించుకున్న అతి కారి కృష్ణ**









సిద్ధవటం,(ప్రజా సీమ):రేణుక ఎల్లమ్మ అమ్మవారి ఆశీస్సులు రాష్ట్రంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వానికి ఉంటుందని జనసేన పార్టీ రాజంపేట పార్లమెంటు సమన్వయకర్త అతి కారి కృష్ణ తెలిపారు గడికోట గ్రామంలో వెలసిన శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి జాతర మహోత్సవం సందర్భంగా ఆయన గురువారం అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా పార్లమెంటు సమన్వయకర్త అతి కారి కృష్ణ మాట్లాడుతూ గత ఐదేళ్ల పాలనలో రాక్షసుడు పాలన కొనసాగి గ్రామ గ్రామాన కులాల వారీగా చిచ్చు పెట్టి పబ్బం గడుపుకున్న గొడ్డలి పార్టీని రాష్ట్రంలో బిజెపి టిడిపి, జనసేన కూటమిగా ఏర్పడి రాక్షసుడు పాలనను అంతం చేశామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై పదేపదే అనుచిత వ్యాఖ్యలు చేయడం పట్ల రెండు రాష్ట్రాల తెలుగు ప్రజలు గమనిస్తున్నారని, జనసేన పార్టీ లో జన సైనికులు వీర మహిళలు ఒక క్రమశిక్షణతో పార్టీ సిద్ధాంత లకు కట్టుబడి ఉన్నారని, డిప్యూటీ సీఎంపై అనుచిత వ్యాఖ్యలు ఇప్పటికైనా మానుకోవాలని తెలిపారు రేణుక ఎల్లమాంబ అమ్మవారు ఆశీస్సులు రాష్ట్రంలో ఏర్పడ్డ కూటమి ప్రభుత్వానికి ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో సిద్ధవటం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ప్రతినిధి దేరంగుల శ్రీకాంత్ జనసేన పార్టీ నేతలు అతి కారి చిన్న వెంకటయ్య, పసుపులేటి గంగయ్య విజయ్ వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.పురావస్తు శాఖ పరిధిలోని కోటను విద్యార్థులు తిలకించారు మండల కేంద్రమైన సిద్ధవటం కోటను కడప నగరంలోని జెఎస్, ఓఎస్, ఆర్గ నైజేషన్, నేతాజీ సుభాష్ చంద్ర బోస్ అకాడమీకి చెందిన 67 మంది విద్యార్థులు కోటలోని, మొదటి ముఖద్వారం, మంటపాలు, పార్కు, దర్గా, రాణి స్థానపు ఘట్టం పలు పురాతనమైన శిల్పాలు తిలకించారు

ఈ సందర్భంగా గురువారం ఉపాధ్యాయుడు శ్రీను మాట్లాడుతూ కోటలోని పురాతనమైన కట్టడాలు తిలకించి విద్యార్థులకు అలనాటి రాజులు పాలించిన కోట విశిష్టతపై విద్యార్థులకు తెలిపామని సిద్ధవటం మహా పుణ్యక్షేత్రమైన గ్రామమని శ్రీశైలం కు దక్షిణ ముఖ ద్వారంలో భాగంగా ఉన్న సిద్ధవటం సిద్ధులు తపస్సు చేసిన మహా పుణ్యక్షేత్రం గురించి విద్యార్థులకు తెలియజేశామని కోటలో టూరిస్టులకు మౌలిక సదుపాయాలు ఏర్పాటుచేసి కోటను అభివృద్ధి పథంలో నడపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం



(ప్రజా సీమ) జూలై 4 గుడివాడ: మానవసేవే మాధవ సేవ అనే మహోన్నత భావనతో శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుట్టి హరి కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమా లలో భాగంగా 2545వ కార్యక్రమం ఘనంగా నిర్వహిం చారు. తెలుగుదేశం పార్టీ నాయకులు పంచకర్ల మహేష్ గారి జన్మదినాన్ని పురస్కరించు కుని, బొప్పన నిఖిత్ చౌదరి మరియు కరేటి యశ్వంత్ యాదవ్ సహకారంతో స్థానిక ఏలూరు రోడ్డులోని కర్ల వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధులకు భోజనాలను అందజేసి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. సమాజంలోని నిరుపేదలు, వృద్ధులకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని నిర్వాహకులు పేర్కొన్నారు. పంచకర్ల మహేష్ గారి జన్మదినాన్ని సేవా కార్యక్రమం ద్వారా జరుపుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దిమ్మిటి మోహన సాయి, దిమ్మిటి శ్రీహర్ష, జాజుల తాతారావు, కర్ల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

నేటిపత్రిక
PRGI Regd. No : APTEL/26/A0819
ప్రజాసీమ
జాతీయ తెలుగుదినపత్రిక



# వైద్య చికిత్సకు సహాయం అందజేసిన వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి



రైల్వే కోడూరు (ప్రజా సీమ ): తిరుపతి జిల్లా రైల్వే కోడూరు పట్టణం ధర్మపురం నకు చెందిన శిరీష అనే మహిళకు వైద్య చికత్స నిమిత్తం ప్రతి నెల 2000 రూపాయలు అందజేస్తున్న వైసీపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజా రెడ్డి. మాజీ ఎంపిటిసి బత్తిన ఆనంద్ యాదవ్ , సర్పంచులు గోపి, ఆర్వి రమణ, సుబ్రమణ్యం రాజు, ఎంపీటీసీలు ప్రసాద్ రెడ్డి, నూక మహేశ్వర్ రెడ్డి , సీనియర్ నాయకులు మల్లు కృష్ణ రెడ్డి మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# డబుల్ ఇంజన్ సర్కార్‌తో రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు -కూటమి నేతలు

## – గుడివాడలో ఘనంగా కూటమి విజయోత్సవాలు.. 'రామన్న రాజ్యానికి రెండేళ్లు' అంటూ నినాదాలు





(ప్రజా సీమ)గుడివాడ, జూన్ 4: డబుల్ ఇంజన్ సర్కార్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని గుడివాడ కూటమి నాయకులు అన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహకారంతో గుడివాడ నియోజకవర్గంలో ఎమ్మెల్యే రాము నేతృత్వంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు జరుగుతున్నాయని నాయకులు పేర్కొన్నారు.

కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా గుడివాడలో కూటమి పార్టీల శ్రేణులు గురువారం ఘనంగా విజయోత్సవాలు నిర్వహించాయి. ఏలూరు రోడ్డులోని టీడీపీ కార్యాలయం నుంచి పట్టణ ప్రధాన రహదారుల్లో కూటమి శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు.కొడాలి దుష్టపాలన అంతం.. రామన్న రాజ్యానికి రెండేళ్లు", "గుడివాడ గడ్డ టీడీపీ అడ్డా", "జై చంద్రబాబు" అంటూ కార్యకర్తలు నినాదాలతో గుడివాడ రోడ్లలో హోరెత్తించారు. నెహ్రూ చౌక్ సెంటర్లో టపాసులు కాలుస్తూ, మిఠాయిలు తినిపించుకుంటూ టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కూటమి నాయకులుమాట్లాడుతూ.. రాష్ట్రంలో గత అరాచక పరిపాలన అంతమై రామరాజ్యం వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయిందన్నారు. చంద్రబాబు సారథ్యంలో, పవన్ కళ్యాణ్, కేంద్రంలో మోదీ నాయకత్వంలోని బీజేపీ సంపూర్ణ మద్దతుతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.

కేంద్రం సహకారంతో పోలవరం, అమరావతి నిర్మాణాలు, మెగా డీఎస్సీ లాంటి పథకాలతో పేద, బడుగు, బలహీన వర్గాలు, ఎస్సీ, ఎస్టీల జీవన ప్రమాణాలు మెరుగుపడుతున్నాయని తెలిపారు. రాక్షస పాలన పోయిందనే ఆనందంలో రాష్ట్ర ప్రజానీకం ఉందని, ఇది నిజమైన పండుగ అన్నారు.గుడివాడలో ప్రజలు 53 వేల పైచిలుకు మెజారిటీతో అరాచక పాలనను అంతమొందించి వెనిగండ్ల రామును గెలిపించారని గుర్తుచేశారు. గుడివాడ నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, రాబోయే రెండేళ్లలో గుడివాడ రూపురేఖలు మారి బ్రహ్మాండమైన పట్టణంగా తయారవుతుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.బైపాస్ రోడ్లు, నెహ్రూ చౌక్, ప్రతి వార్డు అభివృద్ధి చెందుతున్నాయని, గతంలో వర్షం వస్తే నడుము లోతు నీళ్లతో ఉన్న బస్టాండ్‌ను ఇప్పుడు సుందరంగా తయారు చేస్తున్నామన్నారు. ప్రజల సహకారం చూస్తుంటే 2047 వరకు ఇదే కూటమి ప్రభుత్వం కొనసాగుతుందని ధీమా వ్యక్తం చేశారు. 2019లో చేసిన చిన్న తప్పు వల్ల రాష్ట్రం 20 ఏళ్లు వెనక్కి వెళ్లిందని, 2024లో విజ్ఞతతో రామును, చంద్రబాబును గెలిపించుకున్నామన్నారు. కేవలం 11 సీట్లు వచ్చిన ప్రతిపక్షాలు ప్రజలు ఛీత్కరించినా, వైసిపి నేతలు అవాకులు చవాకులు పేలుతున్నారని విమర్శించారు. వెన్నుపోటు దినం అంటూ రోడ్ల మీద తిరుగుతున్నారని, మీ నాయకుడు మంత్రిగా ఉన్నప్పుడు ఎలాంటి పనులు చేయలేదని, ఇప్పటికైనా జరిగిన అభివృద్ధిని చూసి మాట్లాడాలని హితవు పలికారు. ముందుగా మెయిన్ రోడ్డులో జ్యోతిరావు పూలే దంపతుల విగ్రహాలకు, నెహ్రూ చౌక్ సెంటర్లో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బవిగ్రహాలకు కూటమి నాయకులు నివాళులు అర్పించారు.విజయోత్సవ వేడుకల్లో ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు,గుడివాడ మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్,గుడివాడ, రూరల్,నందివాడ మండలాల టిడిపి అధ్యక్షులు పంద్రాజు సాంబయ్య, వాసే మురళి, దానేటి సన్యాసిరావు,బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు సురే లక్ష్మీనారాయణ గాంధీ, కార్పొరేషన్ డైరెక్టర్లు గోకవరపు సునీల్,మజ్జాడ నాగరాజు, నియోజకవర్గ పరిధిలోని టిడిపి నాయకులు లింగం ప్రసాద్,కొడాలి రామరాజు, యార్లగడ్డ సుధారాణి, షేక్ జానీ, లోయ విజయ్, ఉప్పల వెంకటేశ్వరరావు,చీకటి శేషగిరి, గుత్తా చంటి, అంగడాల వీర్రాజు, జోన్స్ దయానంద్,రామిదేని వేణుబాబు, సయ్యద్ జబీన్, గొర్ల శ్రీలక్ష్మి, మాదాల సునీత,కొల్లి రమ్య చౌదరి, సిరిపురపు తులసీ రాణి, కంచర్ల సుధాకర్, సింగాల రాధాకృష్ణ, అందుగుల యేసు పాదం, అంజిరెడ్డి, పెద్ది బోయిన రాజు, ప్రశాంతి, మల్లికా బేగం, వంగపండు ఆదినారాయణ, దేవాది నాగేశ్వరరావు, ఇమ్మానుయేలు, తిరుమలరెడ్డి, రసీదు బేగ్, నూర్,జయశ్రీ,లలిత,అట్లూరి స్వరూప్,మిక్కిలినేని రమేష్,వడ్డాది నాగరాజు,అబ్దుల్ సత్తార్,జనసేన దుర్గ, టిడిపి,జనసేన,బిజెపి పార్టీల శ్రేణులు పాల్గొన్నారు.

# పారిశ్రామిక పర్యటనలో పాల్గొన్న మిట్స్ యునివర్శిటీ విద్యార్థులు

## - అక్షయపాత్ర ఫౌండేషన్ ప్రధాన కార్యాలయం సందర్శన
## - వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్ వెల్లడి



మదనపల్లె (ప్రజా సీమ) : మదనపల్లె సమీపంలో గల (మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీకి చెందిన ఎంబీఏ విద్యార్థులు పారిశ్రామిక పర్యటనలో భాగంగా గురువారం బెంగళూరులోని అక్షయపాత్ర ఫౌండేషన్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించినట్లు వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు.ఇందులో భాగంగా విద్యార్థులు పారిశ్రామిక నిర్వహణ,సరఫరా గొలుసు నిర్వహణ,సామాజిక బాధ్యత వంటి అంశాలపై ప్రత్యక్ష అవగాహన పొందారు.అక్షయపాత్ర ఫౌండేషన్ ద్వారా ప్రతిరోజూ వేలాది మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అత్యంత పరిశుభ్రమైన వాతావరణంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి భారీఎత్తున పోషకాహార భోజనాన్ని ఎలా తయారు చేస్తారో,అలాగే సమర్థవంతమైన సరఫరా గొలుసు నిర్వహణ ద్వారా నిర్ణీత సమయంలో ఎలా పంపిణీ చేస్తారో విద్యార్థులు ప్రత్యక్షంగా పరిశీలించారు.అదేవిధంగా ఇస్కాన్ కాంప్లెక్స్ మరియు వసంతపుర ప్రాంతాల్లో ఉన్న అత్యాధునిక స్వయం చాలక వంటశాలల పనితీరును సందర్శించి వాటి నిర్వహణ విధానాలను అధ్యయనం చేశారు.అక్షయపాత్ర ఫౌండేషన్ ప్రతినిధులు సేవా సంస్థల నిర్వహణ విధానం,సమాజ సేవలో సంస్థల పాత్ర,జట్టుకృషి ప్రాముఖ్యత,కార్యాచరణ సామర్థ్యం,నాయకత్వ లక్షణాలు మరియు సామాజిక బాధ్యత వంటి అంశాలపై విద్యార్థులకు విలువైన సూచనలు అందించారు.ఈ పారిశ్రామిక పర్యటనలో డాక్టర్ శిరీష,డాక్టర్ ఎలియ్యల అధ్యాపక బృందం మరియు 48 మంది విద్యార్థులు పాల్గొన్నారు.


# సిద్ధవటం కోటలో విద్యార్థుల సందడి



సిద్ధవటం,(ప్రజా సీమ):పురావస్తు శాఖ పరిధిలోని కోటను విద్యార్థులు తిలకించారు మండల కేంద్రమైన సిద్ధవటం కోటను కడప నగరంలోని జెఎస్, ఓఎస్, ఆర్గ నైజేషన్, నేతాజీ సుభాష్ చంద్ర బోస్ అకాడమీకి చెందిన 67 మంది విద్యార్థులు కోటలోని, మొదటి ముఖద్వారం, మంటపాలు, పార్కు, దర్గా, రాణి స్థానపు ఘట్టం పలు పురాతనమైన శిల్పాలు తిలకించారు ఈ సందర్భంగా గురువారం ఉపాధ్యాయుడు శ్రీను మాట్లాడుతూ కోటలోని పురాతనమైన కట్టడాలు తిలకించి విద్యార్థులకు అలనాటి రాజులు పాలించిన కోట విశిష్టతపై విద్యార్థులకు తెలిపామని సిద్ధవటం మహా పుణ్యక్షేత్రమైన గ్రామమని శ్రీశైలం కు దక్షిణ ముఖ ద్వారంలో భాగంగా ఉన్న సిద్ధవటం సిద్ధులు తపస్సు చేసిన మహా పుణ్యక్షేత్రం గురించి విద్యార్థులకు తెలియజేశామని కోటలో టూరిస్టులకు మౌలిక సదుపాయాలు ఏర్పాటుచేసి కోటను అభివృద్ధి పథంలో నడపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# హరిత ఆలోచనలతో భావి తరాలను తీర్చిదిద్దాలి

## - చిన్నప్పటి నుంచే పర్యావరణంపై అవగాహన ఉండాలి - ప్రకృతిపై మమకారంతోనే సమాజంపై బాధ్యత పెరుగుతుంది - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ





ఎన్‌టీఆర్ జిల్లా, (ప్రజా సీమ) జూన్ 4 : పర్యావరణ పరిరక్షణపై చిన్నప్పటి నుంచే అవగాహన కల్పిస్తే విద్యార్థులు బాధ్యతాయుత పౌరులుగా ఎదుగుతారని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. ప్రకృతిని ప్రేమించడం, పర్యావరణాన్ని సంరక్షించడం వంటి విలువలు బాల్యం లోనే అలవడితే సమాజం పట్ల బాధ్యతాభావం పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ నెల 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నగరంలోని సిద్ధార్థ కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ లో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. డ్రీమ్ వర్క్స్ ఆర్ట్ గ్యాలరీ, ఆంధ్రప్రదేశ్ క్రియేటివిటీ కల్చర్ కమిషన్, ఎన్.టి.ఆర్.జిల్లా అధికార యంత్రాంగం, కొమ్మారెడ్డి వెంకట సదాశివరావు సిద్ధార్థ కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్, విజయవాడ. ఎ.పి.సర్వోదయ మండలి, రూట్ హెల్త్ ఫౌండేషన్, సర్వోదయ ట్రస్ట్, జి.ఆర్.కె.పోలవరపు కోటేశ్వరరావు సాంస్కృతిక సమితి, మార్పు వెల్ఫేర్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి 200 మంది ప్రఖ్యాత చిత్రకారులతో ఆర్ట్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. అదేవిధంగా పాఠశాల, కాలేజీ విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై చిత్రలేఖనం, పెయింటింగ్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ వాతావరణ మార్పులు, కాలుష్యం, నీటి సంరక్షణ, జీవ వైవిధ్య పరిరక్షణ వంటి అంశాలపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించడం అవసరమన్నారు. పర్యావరణ పరిరక్షణను కేవలం ఒక కార్యక్రమంగా కాకుండా జీవన విధానంగా మార్చుకోవాలని సూచించారు. విద్యార్థులు మొక్కలు నాటడం, వాటిని సంరక్షించడం, ప్లాస్టిక్ వినియోగానికి దూరంగా ఉండటం, నీటిని పొదుపుగా వినియోగించడం వంటి మంచి అలవాట్లను అలవరచుకోవాలని సూచించారు. ప్రకృతిపై మమకారం పెరిగినప్పుడే పర్యావరణ పరిరక్షణ పట్ల నిబద్ధత ఏర్పడుతుందని, అలాంటి చైతన్యవంతులైన యువతతోనే సుస్థిర అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ప్రతి విద్యార్థి హరిత కార్యక్రమాల్లో భాగస్వామి కావాలని, పరిశుభ్రమైన, పచ్చని పరిసరాల నిర్మాణానికి కృషిచేయాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణకు కృషిచేస్తున్న ప్రతి సంస్థకు, వ్యక్తికీ అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ టీడీ జనార్ధన్ పాల్గొని పర్యావరణ పరిరక్షణపట్ల మార్గనిర్దేశం చేశారు. పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం పెరిగినప్పుడే సమాజంలో సానుకూల మార్పు సాధ్యమవుతుందని అన్నారు. ప్రకృతిని కాపాడటం అంటే మన భవిష్యత్తును కాపాడటమేనని పేర్కొంటూ, పర్యావరణ పరిరక్షణను ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

# పేదల వైద్యం పక్కాగా ఉండాలి

## -నందలూరు ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు







నందలూరు (ప్రజా సీమ):రోగులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పూర్తిస్థాయిలో వైద్య సహాయం అందేలా చూడాలని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు.గురువారం నాడు నందలూరు నందు పర్యటిస్తూ ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా చమర్తి జగన్ మోహన్ రాజు తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల ప్రేమ పూర్వకంగా మాట్లాడి వైద్యం అందించాలన్నారు.అంతకుముందు చమర్తి రోగులకు అందుతున్న వైద్య సదుపాయాలపై ఆయన రోగులతో మాట్లాడి జగన్ మోహన్ రాజు ఆరా తీశారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆసుపత్రి వైద్యులు,స్థానిక ప్రజాప్రతినిధులు,పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

PRGI Regd. No : APTEL/26/A0819
నేటిపత్రిక
ప్రజాసీమ
జాతీయ తెలుగుదినపత్రిక



# పమిడిముక్కలలో ఇచ్చిన హామీ నెరవేర్చి తల సేమియా బాధితున్ని ఆదుకున్న ముఖ్యమంత్రి



మచిలీపట్నం,(ప్రజా సీమ) జూన్ 4 : బసవతారకం వైద్యశాలలో ఉచితంగా చికిత్స చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తలసేమియా బాధితునికి సూచించారు. గురువారం ఉదయం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్లో తల సేమియాతో బాధపడుతున్న 13 ఏళ్ల బాలుడు చాగంటిపాటి వివేక్ కు అతని తాత తల్లి సమక్షంలో 35 వేల రూపాయల బ్యాంకు చెక్కును అందజేశారు. గత మే నెల 1 వ తేదీన పామర్రు నియోజకవర్గంలోని పమిడిముక్కల మండలంలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ కాలనీలో లబ్ధిదారులకు స్వయంగా పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎన్టీఆర్ కాలనీలో చాగంటిపాటి వివేక్కు 15వేల రూపాయల పింఛను అందజేశారు. ఆ సమయంలో వివేక్ తల్లి సాయి ప్రసన్న, తాత దామచర్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ వివేక్ గత 13 సంవత్సరాల నుండి తలసేమియా వ్యాధితో బాధపడుతున్నారని, సప్తా ఫౌండేషన్ విజయవాడ వారి సహకారంతో రక్తం మార్పిడి చేయిస్తున్నామన్నారు. తాము పేదవారమని, కుటుంబ ఆర్థిక పరిస్థితులు దృష్ట్యా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, రక్త మార్పిడికి 10 నుంచి 15 వేల రూపాయలు ఖర్చు అవుతుందని, వైద్యం కోసం సాయం చేయాలని వారు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని రాగా ముఖ్యమంత్రి వెంటనే స్పందిస్తూ వారిని అన్ని విధాల ఆదుకుంటానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ వెంటనే విచారించి ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు ద్వారా హైదరాబాదులోని బసవతారకం వైద్యశాల లో ఉచితంగా బోన్ మారో ట్రాన్స్ ప్లాంటేషన్ చేయించుటకు ఏర్పాట్లు చేశారు. ఇందుకోసం ముందుగా డోనార్ స్పెసిఫిక్ యాంటిజెన్ (డిఎస్ఏ) పరీక్షలు నిర్వహించాల్సి ఉండగా వాటికయ్యే ఖర్చు 35 వేల రూపాయలను జిల్లా డిసిప్లినరీ కమిటీ పరిధిలోని పెనాల్టీ రుసుము నుండి జిల్లా కలెక్టర్ మంజూరు చేశారు. ఇందుకు సంబంధించిన బ్యాంకు చెక్కును జిల్లా కలెక్టర్ చాగంటి పాటి వివేక్ కు అందజేశారు. అంతేకాకుండా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆ బ్యాంకు చెక్కును కూడా ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ సతీష్ దగ్గరుండి వారికి నగదుచేయించి అందజేశారు. ఈ సందర్భంగా చాగంటి పాటి వివేక్ వారి తల్లి, తాతలు, మాట్లాడుతూ వైద్య పరీక్షలకు ఆర్థిక సహాయం అందించి ఆదుకోవడంతోపాటు బసవతారకం వైద్యశాలలో ఉచితంగా చికిత్స చేయిస్తున్నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, కృషిచేసిన జిల్లా కలెక్టర్ డీకే బాలాజీకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ సతీష్, పమిడిముక్కల పీహెచ్ సి వైద్యులు డాక్టర్ సైనా తదితరులు పాల్గొన్నారు.

# బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో మన డబ్బులు - మన లెక్కలుపై అవగాహన

**- కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**




అనంతపురం, (ప్రజా సీమ) జూన్ 4 : బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో గురువారం జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, సెర్ప్ ఆధ్వర్యంలో మన డబ్బులు - మన లెక్కలుపై స్వయం సహాయక సంఘాల సభ్యులకు అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, ఎంపీపీ సునీత, డిఆర్డిఏ పిడి శైలజ, ఏపిడి రాధారాణి, బ్యాంకర్లు, స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# వైసీపీ బందిపోటు పాలన నుంచి రాష్ట్ర ప్రజలకు విముక్తి కలిగి నేటికి రెండేళ్లు

**- బందిపోటుల్లా 5 ఏళ్ళు రాష్ట్రాన్ని దోచుకున్న వైసీపీ నేతలు నేడు వెన్నుపోటు అంటూ నిరసనలు చేయడం సిగ్గుచేటు**

**- వెన్నుపోటుకు, గొడ్డలి పోటుకు పేటెంట్ హక్కు వైసీపీదే**

**- రాజకీయ లబ్ది కోసం సొంత బాబాయిపై గొడ్డలి పోటు వేసింది ఎవరో ప్రజలకు తెలీదా ?**

**- మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**

అమరావతి, (ప్రజా సీమ) జూన్ 4 : వైసీపీ బందిపోటు పాలన నుంచి రాష్ట్ర ప్రజలకు విముక్తి కలిగి నేటికి రెండేళ్లు పూర్తయిందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. గురువారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో మంత్రి మాట్లాడుతూ....బందిపోటుల్లా గత 5 ఏళ్ళు రాష్ట్రాన్ని దోచుకున్న వైసీపీ నేతలు నేడు వెన్నుపోటు పేరుతో నిరసనలు చేయడం సిగ్గుచేటు. వెన్నుపోటుకు, గొడ్డలి పోటుకు పేటెంట్ హక్కు వైసీపీదే, గత 5 ఏళ్ళు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలకు వెన్నుపోటు పొడిచింది జగనే. పింఛను పెంపుపై మాట తప్పి వృద్ధులను, అమ్మఒడిపై మాట తప్పి మహిళలను, రైతు భరోసాపై మాట తప్పి రైతుల్ని ఇలా అన్ని వర్గాలకు వెన్నుపోటు ఓటు పొడిచింది జగన్ కాదా? 28 సంక్షేమ పథకాలు రద్దుచేసి దళితులకు, ఆదరణ పథకం రద్దు, స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు కోత కోసి బీసీలకు వెన్నుపోటు పొడిచింది జగనే. తండ్రి ఆస్తిలో వాటా ఇవ్వకుండా సొంత చెల్లికి వెన్నుపోటు పొడిచింది ఎవరు ? రాజకీయలబ్ది కోసం సొంత బాబాయిపై గొడ్డలి పోటు వేసింది ఎవరో రాష్ట్ర ప్రజలకు తెలీదా ? బందిపోటులు అంతా కలిసి వెన్నుపోటు అంటుంటే ప్రజలు నవ్వుకుంటున్నారని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.

# హరిత ఆలోచనలతో భావి తరాలను తీర్చిదిద్దాలి

**- చిన్నప్పటి నుంచే పర్యావరణంపై అవగాహన ఉండాలి - ప్రకృతిపై మమకారంతోనే సమాజంపై బాధ్యత పెరుగుతుంది - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**







ఎన్టీఆర్ జిల్లా, (ప్రజా సీమ) జూన్ 4 : పర్యావరణ పరిరక్షణపై చిన్నప్పటి నుంచే అవగాహన కల్పిస్తే విద్యార్థులు బాధ్యతాయుత పౌరులుగా ఎదుగుతారని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. ప్రకృతిని ప్రేమించడం, పర్యావరణాన్ని సంరక్షించడం వంటి విలువలు బాల్యం లోనే అలవడితే సమాజం పట్ల బాధ్యతాభావం పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ నెల 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నగరంలోని సిద్ధార్థ కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ లో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. డ్రీమ్ వర్క్స్ ఆర్ట్ గ్యాలరీ, ఆంధ్రప్రదేశ్ క్రియేటివిటీ కల్చర్ కమిషన్, ఎన్.టి.ఆర్.జిల్లా అధికార యంత్రాంగం, కొమ్మారెడ్డి వెంకట సదాశివరావు సిద్ధార్థ కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్, విజయవాడ. ఎ.పి.సర్వోదయ మండలి, రూట్ హెల్త్ ఫౌండేషన్, సర్వోదయ ట్రస్ట్, జి.ఆర్.కె.పోలవరపు కోటేశ్వరరావు సాంస్కృతిక సమితి, మార్పు వెల్ఫేర్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి 200 మంది ప్రఖ్యాత చిత్రకారులతో ఆర్ట్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. అదేవిధంగా పాఠశాల, కాలేజీ విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై చిత్రలేఖనం, పెయింటింగ్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ వాతావరణ మార్పులు, కాలుష్యం, నీటి సంరక్షణ, జీవ వైవిధ్య పరిరక్షణ వంటి అంశాలపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించడం అవసరమన్నారు. పర్యావరణ పరిరక్షణను కేవలం ఒక కార్యక్రమంగా కాకుండా జీవన విధానంగా మార్చుకోవాలని సూచించారు. విద్యార్థులు మొక్కలు నాటడం, వాటిని సంరక్షించడం, ప్లాస్టిక్ వినియోగానికి దూరంగా ఉండటం, నీటిని పొదుపుగా వినియోగించడం వంటి మంచి అలవాట్లను అలవరచుకోవాలని సూచించారు. ప్రకృతిపై మమకారం పెరిగినప్పుడే పర్యావరణ పరిరక్షణ పట్ల నిబద్ధత ఏర్పడుతుందని, అలాంటి చైతన్యవంతులైన యువతతోనే సుస్థిర అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ప్రతి విద్యార్థి హరిత కార్యక్రమాల్లో భాగస్వామి కావాలని, పరిశుభ్రమైన, పచ్చని పరిసరాల నిర్మాణానికి కృషిచేయాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణకు కృషిచేస్తున్న ప్రతి సంస్థకు, వ్యక్తికీ అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ టీడీ జనార్ధన్ పాల్గొని పర్యావరణ పరిరక్షణపట్ల మార్గనిర్దేశం చేశారు. పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం పెరిగినప్పుడే సమాజంలో సానుకూల మార్పు సాధ్యమవుతుందని అన్నారు. ప్రకృతిని కాపాడటం అంటే మన భవిష్యత్తును కాపాడటమేనని పేర్కొంటూ, పర్యావరణ పరిరక్షణను ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిద్ధార్థ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ సునీత, డ్రీమ్ ఆర్ట్ అకాడమీ సెక్రెటరీ రమేష్, జీఆర్కే పోలవరపు సమితి అధ్యక్షులు గోళ్ళ నారాయణరావు, మార్పు సంస్థ నుంచి తులసి పద్మశ్రీ, పాల్గొన్నారు.

# ఈనెల 7 నుండి 21 తేదీ వరకు యోగాంధ్ర కార్యక్రమాలు

**ముమ్మరంగా ఏర్పాటు చేస్తున్న జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ**

మచిలీపట్నం,(ప్రజా సీమ) జూన్ 4 :ఈనెల 21వ తేదీ న అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ సాధన దిశగా ఈనెల 7వ తేదీ నుండి 21వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా యోగాంధ్ర పేరుతో యోగా కార్యక్రమాలను చేపడుతున్నది. గత సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమాన్నీ రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర సహకారంతో కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ జిల్లాలో నెలరోజులపాటు ఎంతో విజయవంతంగా నిర్వహించారు. జిల్లా ప్రజల నుండి విశేష స్పందన లభించింది. జిల్లా కలెక్టర్ కృషితో ప్రజా ప్రతినిధులతో పాటు జిల్లాలో 8,20,496 మంది ప్రజలు ఈ యోగా కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే 140 మంది మాస్టర్ ట్రైనర్లు, 5133 మంది ట్రైనర్లు కూడా యోగ కార్యక్రమాల్లో భాగస్వాములయ్యారు. జిల్లాలోని మొవ్వ మండలం ప్రముఖ నాట్య క్షేత్రమైన కూచిపూడిలో కూచిపూడి నృత్య భంగిమలో యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించినందుకు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నుండి ప్రశంసలందుకుంటూ రాష్ట్రస్థాయిలో లండన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ అవార్డును ఆయన చేతుల మీదుగా స్వీకరించారు. అలాగే గత సంవత్సరం జూన్ 21వ తేదీన విశాఖపట్నంలో జరిగిన అంతర్జాతీయ యోగా దినోత్సవం లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాల్గొంటున్న నేపథ్యంలో రాష్ట్రం తరపున ముద్రించిన ఆహ్వాన పత్రికలో కృష్ణాజిల్లా మంగినపూడి బీచ్ లో నిర్వహించిన యోగా కార్యక్రమాలను ప్రముఖంగా ప్రచురించడం చెప్పుకోదగ్గ విశేషం. అంతేకాకుండా నాగాయలంకలో జల యోగ ఆసనాలు నిర్వహించి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విడుదల చేసిన క్యాలెండర్లో స్థానం సంపాదించడం జిల్లాకే గర్వకారణం. ఈ జల యోగ చారిత్రాత్మక సంఘటనగా తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ లో కూడా నమోదయింది. ఇవేకాక గత ఏడాది యోగా కార్యక్రమాలు ప్రముఖంగా గుడివాడ, బౌద్ధ క్షేత్రమైన ఘంటసాలలో కూడా జరిగాయి. జూన్21న ఉయ్యూరులో జిల్లాస్థాయి యోగా కార్యక్రమాలు పెద్ద ఎత్తున జరిగాయి. ఉద్యోగులందరూ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో ఉద్యోగులకు ప్రత్యేకంగా యోగా శిక్షణ తరగతులను నిర్వహించి తాను స్వయంగా ప్రతిరోజు క్రమం తప్పకుండా యోగాసనాలు వేస్తూ అందరికీ ఆదర్శంగా నిలిచారు. ఇదే స్ఫూర్తితో ప్రస్తుతం జిల్లాలో ఈనెల 7వ తేదీ నుండి 21వ తేదీ వరకు పలు యోగా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగా జిల్లాలో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ నేతృత్వంలో ఈనెల 7 వ తేదీన మంగినపూడి బీచ్ లో, 16 సిద్ధేంద్ర కళాక్షేత్రం కూచిపూడి పర్యాటక ప్రాంతాల్లో ఒక్కోచోట 500 మందితో పెద్ద ఎత్తున యోగా కార్యక్రమాలు నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సన్నాహాలు చేస్తుంది. అలాగే ఈనెల10వ తేదీన గుడివాడ కానీ మరొక చోట గాని ఎంపిక చేసిన ప్రదేశంలో ఆటో, లారీ సంఘాల ప్రతినిధులు 500 మందితో పెద్ద ఎత్తున థీమాటిక్ యోగ (యోగా ఇతివృత్తంతో) నిర్వహించడం జరుగుతుంది. యోగాంధ్ర పై యువతీ యువకులకు, పెద్దలకు వయసుల వారీగా యోగా క్విజ్, నినాదాలు, వ్యాసరచన వంటి వివిధ రకాల పోటీలను కూడా నిర్వహించడం జరుగుతుంది. ఈనెల 7వ తేదీ నుండి 9వ తేదీ వరకు గ్రామస్థాయిలో , 10 నుండి 13వ తేదీ వరకు మండల స్థాయిలో, 14 ,15, 16 తేదీలలో జిల్లా స్థాయిలో , 17 నుండి 20వ తేదీ వరకు రాష్ట్రస్థాయిలో యోగా పోటీలు జరగనున్నాయి. ఈ నెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజున ఎంపిక చేసిన ప్రదేశంలో జిల్లాస్థాయి యోగా కార్యక్రమాన్ని 1000 మందితో నిర్వహించనున్నారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లోనూ ఆ రోజున యోగా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా కమిటీ, అన్ని మండలాలు మున్సిపాలిటీలలో తహసిల్దారులు ఎంపీడీవోలు మున్సిపల్ కమిషనర్లు మండల విద్యాధికారులు, ఆయుష్ శాఖ వైద్యాధికారులు, పంచాయతీరాజ్ కార్యనిర్వహణ అధికారులు వారి పరిధిలో యోగా కార్యక్రమాలను నిరంతరం పర్యవేక్షిస్తారు. జిల్లాలోని అనువైన పాఠశాలలు, పార్కులు సమావేశ మందిరాలు, , స్టేడియం, ఆసుపత్రులలో యోగా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ యోగా కార్యక్రమాలలో పాల్గొనేందుకు యోగా గురువులు, నిపుణులు, స్వచ్ఛందంగా రిజిస్ట్రేషన్ చేసుకోవలసి ఉంది. అలాగే యోగ పై ఆసక్తి కలిగిన వారు, శిక్షణార్థులు, మాస్టర్ ట్రైనర్ల కూడా రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. ఈ కార్యక్రమాలలో అధికార యంత్రాంగం తో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు కూడా పాల్గొననున్నారు. యోగా నిర్వహించే ప్రదేశాల వద్ద అవసరం మేరకు భూమి చదును, పరిశుభ్రం చేయడంతో పాటు మంచినీరు మరుగుదొడ్లు తదితర కనీస వసతులు ఏర్పాటు చేయనున్నారు. పంచాయితీ, మునిసిపల్, పోలీసు, విద్యా, సంక్షేమ, ఆరోగ్య శాఖలు సమన్వయంతో యోగా కార్యక్రమాలను విజయవంతం చేయనున్నారు.

నేటిపత్రిక
PRGI Regd. No : APTEL/26/A0819
ప్రజాసీమ
జాతీయ తెలుగుదినపత్రిక



# జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి ని మర్యాదపూర్వకంగా కలిసిన ఏలూరు జిల్లా పంచాయతీ అధికారిగా నియమితులైన జి.వి. కె. మల్లికార్జునరావు



ఏలూరు,(ప్రజా సీమ) జూన్ 4: ఏలూరు జిల్లా పంచాయతీ అధికారిగా నియమితులైన జి.వి. కె. మల్లికార్జునరావు బుధవారం జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి ని మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో కలెక్టర్ వెట్రిసెల్వికి పూల మొక్కను అందించి డిపిఓ మల్లికార్జునరావు మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాలోని గ్రామాలలో ఎక్కడా రోడ్డులపై చెత్త లేకుండా, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. గ్రామంలో త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని, గ్రామాలలో పాలన సక్రమంగా సాగేలా పర్యవేక్షించాలని కలెక్టర్ మల్లికార్జునరావును ఆదేశించారు. జి.వి.కె మల్లికార్జునరావు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో ఎంపిడిఓ గా పనిచేశారు. ప్రస్తుతం పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెం లో డివిజినల్ డెవలప్మెంట్ అధికారి హోదాలో డ్వామా ఏ పి డి గా పనిచేస్తూ ఏలూరు జిల్లా పంచాయతీ అధికారిగా బదిలీపై నియమింపబడ్డారు.

# ఆళ్లగడ్డలో జూన్ 5న ప్రజా సమస్యల పరిష్కార వేదిక

## - "వన్ మంత్ -- ఫోర్ విజిట్" కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహణ



నంద్యాల, (ప్రజా సీమ) జూన్ 4 : "వన్ మంత్ – ఫోర్ విజిట్" కార్యక్రమంలో భాగంగా ఈ నెల 5వ తేదీన ఆళ్లగడ్డ నియోజకవర్గంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆళ్లగడ్డ పట్టణంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్లో నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే భూమా అఖిలప్రియతో కలిసి ప్రజల నుంచి వినతులు,ఫిర్యాదులను స్వీకరించనున్న ట్లు ఆమె వెల్లడించారు. ఈ సందర్భంగా అన్ని శాఖల జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు పాల్గొని ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా స్వీకరించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపడతారని కలెక్టర్ తెలిపారు. అలాగే గత మూడు వారాలుగా నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాల్లో స్వీకరించిన వినతులపై సంబంధిత శాఖలు తీసుకున్న చర్యలకు సంబంధించిన ఎండార్స్‌మెంట్ కాపీలను అర్జీదారులకు అందజేసేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజల సమస్యలను వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం



గుడివాడ,జూలై 4 : మానవసేవే మాధవ సేవ అనే మహోన్నత భావనతో శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుట్టి హరి కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమా లలో భాగంగా 2545వ కార్యక్రమం ఘనంగా నిర్వహిం చారు. తెలుగుదేశం పార్టీ నాయకులు పంచకర్ల మహేష్ గారి జన్మదినాన్ని పురస్కరించు కుని, బొప్పన నిఖిత్ చౌదరి మరియు కరేటి యశ్వంత్ యాదవ్ సహకారంతో స్థానిక ఏలూరు రోడ్డులోని కర్ల వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధులకు భోజనాలను అందజేసి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. సమాజంలోని నిరుపేదలు, వృద్ధులకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని నిర్వాహకులు పేర్కొన్నారు. పంచకర్ల మహేష్ గారి జన్మదినాన్ని సేవా కార్యక్రమం ద్వారా జరుపుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దిమ్మిటి మోహన సాయి, దిమ్మిటి శ్రీహర్ష, జాజుల తాతారావు, కర్ల సుధాకర్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పాల్గొన్న వారందరినీ నిర్వాహకులు అభినందించారు.

# రుణ ప్రణాళిక అమలు లక్ష్యసాధనలో మందంజలో ఉండాలి


## జిల్లా కలెక్టర్ విజయ సునీత



మార్కాపురం, (ప్రజా సీమ)జూన్ 4 :రుణ ప్రణాళిక అమ లు, లక్ష్యసాధనలో ముందంజ లో ఉండాలని జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్లో డి.ఆర్.డీ ఏ, మెప్మా అధికారు లతో సమీక్ష సమావే శం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రుణ ప్రణాళిక లబ్ధిదారులను గుర్తించడం, పంపిణీ చేయడం వంటి అంశాల్లో వెనుకబడి ఉన్నారని అసంతృప్తి వ్యక్తం చేశారు. డ్వాక్రా సమావేశాలను సక్రమంగా నిర్వహిం చి ప్రభుత్వం ద్వారా ఆయా గ్రూపులకు వచ్చే లోన్లను సక్రమంగా పంపిణీ చేసి ప్రజల సంతృప్తి మేరకు పనిచేయాలని ఆదేశించారు. ఐవీఆర్ఎస్ సర్వేలోనూ ఈ శాఖకు సంబంధించి అసంతృప్తి ఎక్కువగా ఉందని దాన్ని సరి చేసుకొనే విధంగా చర్యలు చేపట్టాల న్నారు. దీంతోపాటు మెప్మా సిబ్బంది పనితీరు కూడా సరిగా లేదన్నారు. పట్టణాల్లో జీవనోపాదులు గుర్తించడం, బ్యాంకు లోన్స్ మంజూరు చేయడం, బుక్ కీపింగ్, ఇంటికో పారిశ్రామిక వేత్తను తయారు చేయడంలో కొన్ని ప్రాంతాల్లో వెనుకబడి ఉన్నారని వివరించారు. వీటన్నింటినీ సరిచేసుకొని పనిచేయాల్సిన బాధ్యత అందరి అధికారులపై ఉందన్నారు.

# బీచ్ ల నందు పూర్తి గా ప్లాస్టిక్ నిషేధం

## - సూర్యలంక, రామాపురం,ఓడరేవు బీచ్ లందు విధులు నిర్వహించే సిబ్బంది బాధ్యతగా ఉండాలి - జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్,ఐ.ఏ.ఎస్



బాపట్ల, (ప్రజా సీమ) జూన్ 4 : సూర్యలంక, రామాపురం,ఓడరేవు బీచ్ లందు విధులు నిర్వహించే సిబ్బంది బాధ్యతగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ పేర్కొన్నారు. గురువారం స్థానిక జిల్లా కలెక్టరేట్ లోని మినీ వి సి హాల్ నుండి జిల్లాలోని బీచ్ల నందు నిర్వహించవలసిన అంశాల పై ఇంచార్జి పర్యాటక శాఖ అధికారి,బీచ్ సూపర్వైజర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సూర్యలంక, రామాపురం,ఓడరేవు బీచ్ లందు విధులు నిర్వహించే సిబ్బంది బాధ్యతగా విధులు నిర్వహించాలన్నారు. బాపట్ల జిల్లాలోని బీచ్లకు వచ్చే పర్యాటకులకు భద్రత చాలా ముఖ్యమని సంబంధిత అధికారులు ఆదేశించారు. ముఖ్యంగా బీచ్ నందు గజ ఈతగాళ్లు ఏ పాయింట్ నుండి ఏ పాయింట్ వరకు ఏ ఉండాలన్నది బీచ్ సూపర్వైజర్ నిర్ణయించాలన్నారు. గజ ఈతగాళ్ళు, శానిటేషన్ వర్కర్స్, ఏ ఎన్ ఎంలు,డ్రైవర్లు లకు షిఫ్ట్ డ్యూటీస్ ఇవ్వాలని బీచ్ సూపర్వైజర్ ఆదేశించారు. పారా మోటర్స్, వాటర్ జార్బింగ్, జెట్ రైడ్స్, ఏటీవీ బైక్స్ అడ్వెంచర్ స్పోర్ట్స్ వారికి కేటాయించిన ప్రాంతాలలోని వినియోగించుకొనెల చర్యలు తీసుకోవాలన్నారు. పారా మోటార్స్ వినియోగించే వారికి తప్పనిసరిగా లైసెన్స్ ఉండాలన్నారు. బీచ్ నందు పారిశుద్ధ్య కార్మికుల ద్వారా తడి పొడి చెత్తను వేరువేరుగా సేకరించాలని, బీచ్ ల నందు ప్లాస్టిక్ పూర్తిగాస్ నిషేధించడం అయిందని తెలిపారు. బీచ్ లు పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. బీచ్ పరిధిలోని రూమ్స్ లాడ్జిలకు సంబంధించి పూర్తి వివరాలను సేకరించాలని బీచ్ సూపర్ వైజర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి పర్యాటక అధికారి అనంద్ సత్యపాల్, గ్రామ / వార్డు సచివాలయాల జిల్లా కో ఆర్డినేటర్ యశ్వంత్ బీచ్ సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# కొణిజేటి చేనేత పురిలో 'శక్తి' బృందం ఆధ్వర్యంలో నేరాలపై అవగాహన సదస్సు






వేటపాలెం, (ప్రజా సీమ) జూన్ 4 : బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ గారు ఆదేశాల మేరకు, చీరాల సబ్ డివిజన్ డీఎస్పీ మోయిన్ సూచనలతో 'శక్తి' బృందం వేటపాలెం పోలీసుల సంయుక్త ఆధ్వర్యంలో గురువారం మండల పరిధిలోని కొణిజేటి చేనేత పురి గ్రామంలో విస్తృత అవగాహన సదస్సు నిర్వహించారు. వేటపాలెం ఎస్ఐ మరియు గ్రామ పెద్దలు పి. చంద్రశేఖర్, సిహెచ్. నారాయణ, కీర్తి పూర్ణచంద్రరావుల సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పోలీసు అధికారులు మహిళలు, పిల్లల రక్షణే ధ్యేయంగా రూపొందించిన 'శక్తి' యాప్ ప్రాముఖ్యతను వివరించారు. పోక్సో చట్టం, సైబర్ నేరాలు, సోషల్ మీడియా వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు ఇళ్ల భద్రత కోసం ఉద్దేశించిన ఎల్‌హెచ్ఎంఎస్ విధానంపై ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే మాదకద్రవ్యాల నిర్మూలనకు యువత సహకరించాలని పిలుపునిచ్చారు. ఆపద సమయంలో ప్రజలు సంప్రదించాల్సిన అత్యవసర హెల్ప్‌లైన్ నంబర్లను ఈ సందర్భంగా విడుదల చేశారు. పోలీస్ సహాయం 100 / 112 మహిళల రక్షణ 181 / 1091 బాలల రక్షణ 1098


సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ 1930

యాంటీ డ్రగ్స్ టోల్ ఫ్రీ 1972

గ్రామస్తుల్లో చైతన్యం తెచ్చేందుకు నిర్వహించిన ఈ మోటివేషన్ క్లాసులకు స్థానికుల నుంచి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో చీరాల శక్తి బృందం సిబ్బంది, వేటపాలెం పోలీసులు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

# స్వర్ణ గ్రామం, వార్డు ఉద్యోగులకు సామర్థ్య నిర్మాణం

## - ప్రతి గురువారం ప్రత్యేక మాడ్యూల్‌తో సెషన్లు
## - రాష్ట్రంలో తొలిసారిగా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ వినూత్న చొరవ!
## - ఒత్తిడి రహిత వాతావరణంలో విధుల నిర్వహణకు బాటలు






ఎన్‌టీఆర్ జిల్లా, (ప్రజా సీమ) జూన్ 4 : గ్రామాలు, వార్డులను ఆదర్శవంతమైన పరిపాలన సేవల కేంద్రాలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు కార్యాలయాల ఉద్యోగులకు ప్రతి గురువారం మధ్యాహ్నం గంటన్నరపాటు సామర్థ్య నిర్మాణ (కెపాసిటీ బిల్డింగ్) కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.

గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఎన్‌టీఆర్ జిల్లా మానవ వనరుల అభివృద్ధి (హెచ్ఆర్‌డీ) సెల్, ఆకర్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో 40 మంది స్వర్ణగ్రామం-స్వర్ణ వార్డు సిబ్బందికి స్ట్రెస్ మేనేజ్‌మెంట్ పై తొలి వర్క్‌షాప్‌ను కలెక్టర్ లక్ష్మీశ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, ప్రజా సేవల అందజేత, సమస్యల పరిష్కారం, డిజిటల్ సేవల నిర్వహణ, కార్యాలయ వ్యవహారాలు తదితర అంశాల్లో సిబ్బంది నైపుణ్యాలను మరింత మెరుగుపరిచేందుకు, ఒత్తిడిని అధిగమించి మంచి ఫలితాలు రాబట్టే ఉద్దేశంతో వినూత్నంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. శిక్షణల ద్వారా ఉద్యోగులు తమ విధులపై సమగ్ర అవగాహన పెంపొందించుకుని ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు లక్ష్యాల సాధనలో సిబ్బంది పాత్ర అత్యంత కీలకమని, మారుతున్న సాంకేతికత, పరిపాలనా విధానాలకు అనుగుణంగా నిరంతరం నైపుణ్యాలను పెంపొందించు కోవాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. ఇందుకోసం వివిధ విభాగాల నిపుణులు శిక్షణా కార్యక్రమాల్లో పాల్గొని సంబంధిత అంశాలపై మార్గనిర్దేశం చేయనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో సైకాలజిస్టులు జగదీష్, నవితశ్రీ పాల్గొని ఒత్తిడికి కారణాలు, భౌతిక లక్షణాలు, ఉద్వేగ లక్షణాలు, ప్రవర్తనలో వచ్చే మార్పు, పని ఒత్తిడికి కారణాలు, స్ట్రెస్ మేనేజ్‌మెంట్ టెక్నిక్స్‌ను వివరించారు. కార్యక్రమంలో స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు జిల్లా అధికారి కేవీఎస్ఆర్ రవికుమార్, పీజీఆర్ఎస్ నోడల్ అధికారి జి.జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యం

## గుండెపోటుతో యువత మరణం

## -అది హెచ్‌ఓసిఎం కావొచ్చు





మన దేశంలో ప్రతియేటా సుమారు 7 లక్షల మంది ఉన్నట్టుండి కుప్పకూలి మరణిస్తున్నారు. ఈ తరహా మరణాలకు ప్రధాన కారణం సడన్ కార్డియాక్ అరెస్ట్.ఇటీవలే మధ్యప్రదేశ్ రాష్ట్రంలో 23 సంవత్సరాల వయసున్న ఒక యువతి తన సమీప బంధువు పెళ్లి వేడుకల్లో హల్దీ కార్యక్రమం సందర్భంగా డాన్సు చేస్తూ కుప్పకూలిపోయింది.అక్కడే ఆమె బంధువుల్లో ఉన్న వైద్యులు ఆమెకు సీపీఆర్ (కార్డియో పల్మనరీ రీససిటేషన్) చేసినా ప్రయోజనం లేకపోయింది.వెంటనే ఆస్పత్రికి తరలించగా,అప్పటికే ఆమె మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించారు.ఆమె కుటుంబంలో గతంలో ఆమె సోదరుడు 12 ఏళ్ల వయసులో ఉండగా ఇలాగే ఉన్నట్టుండి గుండెపోటుతో మరణించాడు.ఇలాంటి మరణాలు,వాటికి కారణాలు నివారణ మార్గాల గురించి నగరంలోని ప్రధాన ఆస్పత్రులలో ఒకటైన ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రి గుండెవైద్య విభాగాధిపతి,సీనియర్ కన్సల్టెంట్ కార్డియాలజిస్ట్ డాక్టర్ ఎ. సాయి రవిశంకర్ పలు విషయాలు తెలిపారు.

సడన్ కార్డియాక్ అరెస్టు అనేది చాలా దురదృష్టకరం. అది వచ్చిన తర్వాత మనకు ఏమైనా చేయడానికి కూడా సమయం ఉండదు. మధ్యప్రదేశ్ ఘటన విషయంలో అక్కడే అదే వేడుకలో కొంతమంది డాక్టర్లు ఉండి,వారు సీపీఆర్ చేసినా ఆ యువతి బతకలేదన్న విషయాన్ని మనం గుర్తించాలి.ఆమె కుటుంబంలో అప్పటికే వాళ్ల సోదరుడు 12 ఏళ్ల వయసులోనే గుండెపోటు కారణంగా మరణించారని చెబుతున్నారు.ఇలా సొంత కుటుంబంలో (అంటే తల్లిదండ్రులు, సోదరులు, సోదరీమణులు) ఎవరికైనా గుండెపోటు వచ్చి మరణించిన చరిత్ర ఉంటే..వారు తప్పనిసరిగా పూర్తిస్థాయి గుండెవైద్య పరీక్షలు చేయించుకోవాలి" అని పేర్కొన్నారు. వైద్యపరీక్షలు చేయిస్తే వారికి పుట్టుకతోనే ఏమైనా గుండె సమస్యలు ఉన్నాయేమో గమనిస్తాం.లేదా..ఇలాంటివారిలో చాలామందికి ఇప్పుడు ప్రధానంగా కనిపిస్తున్న సమస్య హైపర్‌ట్రోఫిక్ అబ్‌స్ట్రక్టివ్ కార్డియోమయోపతి (హెచ్‌ఓసీఎం).ఈ సమస్య ఉన్నవారు బాగా కఠినమైన వ్యాయామాలు చేయకూడదు,డాన్సులు,ఫుట్‌బాల్ లాంటి ఆటలు పనికిరావు.శారీరక శ్రమ ఎక్కువగా ఉండే పనులేవీ చేయకూడదు.దాంతోపాటు ముందునుంచే తగిన వైద్య పరీక్షలు చేయించుకుంటే..అందుకు తగిన చికిత్స కూడా చేసి,వారు మరణించే ప్రమాదాన్ని చాలావరకు తప్పించగలం.అందుకోసం.. కుటుంబచరిత్ర ఉన్నవారు ముందుగానే ఏడాదికోసారి తప్పనిసరిగా పూర్తి గుండెవైద్యపరీక్షలు చేయించుకోవాలి.ఒకవేళ మొదటి పరీక్ష చేయించుకున్నప్పుడు వారికి ఎలాంటి సమస్య లేదనుకున్నా, అప్పుడు కూడా మూడేళ్లకోసారి పరీక్షలు తప్పక చేయించుకోవాలి. కుటుంబ చరిత్ర లేకపోయినా.. కుటుంబంలో ఎవరికీ ఇలా సడన్ కార్డియాక్ అరెస్టు వచ్చిన చరిత్ర లేకపోయినా..కొన్ని ముప్పు కారకాలు ఉన్నవారు కూడా ప్రతియేటా పరీక్షలు చేయించుకోవాలి.వాటిలో మధుమేహం,అధిక రక్తపోటు, పొగ తాగే అలవాటు,మద్యపానం,అధిక కొలెస్టరాల్ ఉండడం లాంటివి ఉంటాయి.ఇవి ఉన్నవారు కూడా ఏడాదికోసారి తప్పకుండా వైద్యపరీక్షలు చేయించుకుంటే,గుండె ఆరోగ్యాన్ని పదిలంగా కాపాడుకోవచ్చు.మధ్యప్రదేశ్ యువతి ఘటనతో పాటు ఇటీవలి కాలంలోనే మనం కొంతమంది క్రీడాకారులు,నటులు,రాజకీయ నాయకులు కూడా ఉన్నట్టుండి గుండెపోటుతో మరణించిన సంఘటనలు చూశాం.నిజానికి చేతిలో డబ్బులు పుష్కలంగా ఉన్నా,కొన్నిసార్లు ప్రాణాలు కాపాడేందుకు అవి పనికిరాకపోవచ్చు.అదే కొద్దిపాటి జాగ్రత్తలు తీసుకుంటే ఇలాంటి హఠాన్మరణాలను తప్పించే అవకాశం మన చేతుల్లోనే ఉంటుంది.అందువల్ల ఈ ముప్పు కారకాల్లో ఏ ఒక్కటి ఉందనుకున్నా..తప్పనిసరిగా ప్రతియేటా సమగ్ర వైద్య పరీక్షలు, అందులోనూ గుండె వైద్య పరీక్షలు తప్పకుండా చేయించుకోవాలని డాక్టర్ సాయి రవిశంకర్ వివరించారు.

## ఇలాంటి పచ్చడి మీరు జీవితంలో తిని ఉండరు, అన్నం టిఫిన్స్‌లో అదిరిపోతుంది, ఎలా చేసుకోవాలంటే?

తెలుగు వంటలు

నువ్వులు ఆరోగ్యానికి చాలా మంచిదన్న విషయం తెలిసిందే. ఈ నువ్వులతో చేసే నూనె దేవుడికి నైవేద్యానికి కూడా సమర్పిస్తారు. నువ్వులను వివిధ రకాల స్వీట్స్ చేసుకోవడంతో పాటు పలు వంటల్లో కూడా వినియోగిస్తారు. అయితే ఈ నువ్వులతో చేసుకునే పచ్చడి మాత్రం వేరే లెవెల్‌లో ఉంటుంది. ఆరోగ్య ప్రయోజనాలతో పాటు అద్భుతమైన రుచి ఉంటుంది. దీనిని ఎలా చేసుకోవాలి? కావాల్సిన పదార్థాలు ఏంటి అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం.

నువ్వుల పచ్చడి తయారీకి కావాల్సిన పదార్థాలు నువ్వులు - 1 కప్పు ఎండు మిర్చి - 5-6 (మీ రుచికి తగినట్లు) చింతపండు - చిన్న ముద్ద వెల్లుల్లి రెబ్బలు - 4-5 జీలకర్ర - 1/2 టీస్పూన్ ఆవాలు - 1/2 టీస్పూన్ నూనె - 2 టేబుల్ స్పూన్లు ఉప్పు - రుచికి తగినంత

నువ్వుల పచ్చడి తయారీ విధానం: ముందుగా, నువ్వులను ఒక పాన్‌లో వేసి దోరగా వేయించుకోవాలి. అవి చిటపటలాడే వరకు వేయించాలి, కానీ మాడిపోకుండా జాగ్రత్తగా చూసుకోవాలి. అలా వేయించిన నువ్వులను ఒక ప్లేట్‌లో తీసుకొని చల్లారనివ్వాలి. ఇప్పుడు ఎండు మిర్చిని కూడా అదే పాన్‌లో కొద్దిగా నూనె వేసి వేయించుకోవాలి. అలాగే చింతపండును కొద్దిగా నీటిలో నానబెట్టాలి. ఆ తరువాత వేయించిన నువ్వులు, ఎండు మిర్చి, చింతపండు, వెల్లుల్లి రెబ్బలు, జీలకర్ర, ఉప్పు వేసి మిక్సీలో మెత్తగా గ్రైండ్ చేసుకోవాలి.



అవసరమైతే కొద్దిగా నీరు కూడా కలుపుకోవచ్చు. ఇప్పుడు ఒక చిన్న పాన్‌లో నూనె వేసి ఆవాలు వేయాలి. ఆవాలు చిటపటలాడిన తర్వాత ఈ తాలింపును పచ్చడిలో కలపాలి. అంతే ఎంతో రుచికరమైన, ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే నువ్వుల పచ్చడి సిద్ధమైనట్లే.

## కోడి గుండెకాయల ఫ్రై,మీరెప్పుడూ తినని వంట..



చికెన్‌తో రకరకాల వంటకాలు చేసుకుంటూ ఉంటారు. అందులో కూరలు, ఫ్రైలు ఇలా చాలానే ఉంటాయి. అయితే మీరెప్పుడైనా కోడి గుండెకాయ తిన్నారా? కొందరు దీనిని తినడానికి ఇష్టపడరు. కానీ ఇవి చాలా రుచికరంగా ఉంటాయి. ఈ స్టోరీలో కోడి గుండెతో 65 ఫ్రై ఎలా చేసుకోవాలి? దానికి కావాల్సిన పదార్థాలు ఏంటి? అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం.

కోడి గుండెకాయలతో ఫ్రై చేసుకోవడానికి కావాల్సిన పదార్థాలు పావుకిలో కోడి గుండెకాయలు ఫ్రై చేయడానికి సరిపడా నూనె రెండు చెంచాల కారం ఒక చెంచా పసుపు రుచికి సరిపడా ఉప్పు రెండు పచ్చిమిర్చి కొద్దిగా కరివేపాకు గరం మసాలా మిరియాల పొడి ధనియాల పొడి ఒక చెంచా అల్లం వెల్లుల్లి పేస్ట్ ఒక కోడి గుడ్డు కార్న్ ఫ్లోర్

కోడి గుండెకాయలతో ఫ్రై తయారీ విధానం ఈ కోడి గుండెకాయలతో ఫ్రై చేసుకోవడం చాలా సులభం. అందుకోసం ముందుగా కోడి గుండెకాయలు తీసుకోవాలి. వాటిని కత్తెరతో మధ్యలో నుంచి చీల్చి.. శుభ్రంగా కడుక్కొని ఓ ప్లేట్‌లో వేసుకోవాలి. ఇప్పుడు ఆ కోడి గుండెకాయలపై రెండు చెంచాల కారం, ఒక చెంచా పసుపు, రుచికి సరిపడా ఉప్పు, ధనియాల పొడి, గరం మసాలా, మిరియాల పొడి, అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసుకోవాలి. ఆ మసాలాలు అంతా ఆ గుండెకాయలకు పట్టుకునే విధంగా బాగా కలుపుకోవాలి. అనంతరం అందులో కొద్దిగా కార్న్ ఫ్లోర్ వేసుకోవాలి. అలాగే ఒక గుడ్డు పగలగొట్టుకొని మొత్తాన్ని బాగా కలుపుకొని పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు ఒక పాన్ తీసుకొని దానిపై గుండెకాయలను ఫ్రై చేయడానికి సరిపడా నూనె వేసుకోవాలి. అందులో మనం ముందుగా మసాలాలు దట్టించి పెట్టుకున్న కోడి గుండెకాయలను వేసుకొని బాగా ఫ్రై చేసుకోవాలి. అలా ఫ్రై చేశాక.. ఆ నూనెలోనే రెండు లేదా మూడు పచ్చిమిర్చి, కొద్దిగా కరివేపాకు కూడా వేసుకొని ఫ్రై చేసుకొని, గుండెకాయలపై పెట్టుకుంటే ఎంతో రుచికరమైన, అలాగే అద్భుతమైన కోడి గుండెకాయలా 65 సిద్ధమైనట్లే. మీరూ ఓసారి దీనిని ట్రై చేయండి.

## వీకెండ్ స్పెషల్ గా ఇంట్లో ఇది చేస్తే.. ఎగబడి తింటారు..ఎలా చేసుకోవాలంటే..





వడలు అంటే ఇష్టం లేని తెలుగు వాళ్లు ఎవరుంటారు చెప్పండి. అయితే ఏదో గ్యాస్ట్రిక్ సమస్యలతో కొందరు వడలకు దూరంగా ఉంటారు కానీ వడలపై ఇష్టం మాత్రం తగ్గదు. అయితే శరీరానికి అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందించే కొత్తిమీర వడ ఎప్పుడైనా తిన్నారా? ఇది రుచికరమైన, ఆరోగ్యకరమైన చిరుతిండి. కొత్తిమీరలో విటమిన్లు %ూ, జ, ఖ%, ఇనుము, కాల్షియం, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడతాయి. కొత్తిమీర జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది, కడుపు ఉబ్బరాన్ని తగ్గిస్తుంది. అలాంటి కొత్తిమీరతో వడలు ఎలా చేయాలి,దీని తయారీకి ఏమేం పదార్థాలు కావాలో ఇక్కడ చూడండి.

కొత్తిమీర వడ తయారీకి కావలసిన పదార్థాలు -కొత్తిమీర - 1 కట్ట -శనగపిండి - 1 కప్పు -బియ్యప్పిండి - 1/2 కప్పు -ఉల్లిపాయ - 1 (సన్నగా తరిగిన) -జీలకర్ర - 1/2 టీస్పూన్ -ధనియాల పొడి - 1/2 టీస్పూన్ -గరం మసాలా - 1/4 టీస్పూన్ -పచ్చిమిర్చి - 3 (సన్నగా తరిగిన) -అల్లం - 1/2 అంగుళం (సన్నగా తరిగిన) -ఉప్పు -ఆయిల్ కొత్తిమర తయారీ విధానం - కొత్తిమీరను శుభ్రంగా కడిగి సన్నగా తరుగుకోవాలి. -ఒక గిన్నెలో బియ్యప్పిండి, శనగపిండి, ధనియాల పొడి, గరం మసాలా, పచ్చిమిర్చి, అల్లం, ఉల్లిపాయ, జీలకర్ర, ఉప్పు వేసి బాగా కలపాలి. -తరిగిన కొత్తిమీరను పిండి మిశ్రమంలో వేసి బాగా కలపాలి. పిండిని మరీ పలుచగా చేయకూడదు కొంచెం గట్టిగా ఉండాలి. -అందులోనే కొద్దిగా నీళ్లు పిండిని వడల పిండిలా కలుపుకోవాలి. -ఇప్పుడు స్టవ్ మీద బాండీ పెట్టి ఆయిల్ వేడి చేసి పిండిని చిన్న చిన్న వడలుగా వేసి బంగారు రంగు వచ్చే వరకు వేయించాలి. మంటను మీడియం ఫ్లేమ్‌లో ఉంచాలి. -వేడి వేడి కొత్తిమీర వడలు రెడీ. . -కొత్తిమీర వడను టొమాటో కెచప్ లేదా నచ్చిన చట్నీతో కలిపి తింటే అద్భుతంగా ఉంటుంది.

# సినిమా న్యూస్



## పెద్ది రిలీజ్.. తిరుమల శ్రీవారిని దర్శించిన జాన్వీ కపూర్.. లేటెస్ట్ లుక్ వైరల్!



సెలబ్రిటీలు తమ జీవితంలో ఏదైనా ప్రత్యేకమైన సందర్భం ఉందంటే కచ్చితంగా తమకు ఇష్టమైన దైవాన్ని ఆరాధిస్తారన్న విషయం అందరికీ తెలిసిందే. ఈ క్రమంలోనే దేవాలయాలను సందర్శిస్తూ ఉంటారు. అలా ఇప్పటికే ఎంతోమంది సెలబ్రిటీలు తిరుమల తిరుపతి దేవస్థానాన్ని సందర్శించి స్వామి వారి ఆశీస్సులు అందుకున్నారు. ఈ క్రమంలోనే ఇప్పుడు మరో బ్యూటీ తిరుమలలో సందడి చేసింది. ఆమె ఎవరో కాదు ప్రముఖ బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్. నేడు ఆమె నటించిన పెద్ది సినిమా విడుదల కావడంతో సినిమా పెద్ద సక్సెస్ కావాలని ఆకాంక్షిస్తూ.. కుటుంబంతో కలిసి స్వామివారి ఆశీర్వాదాలు తీసుకుంది. ఇందుకు సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో అమ్మడి లేటెస్ట్ లుక్ చూసి అభిమానులు ఫిదా అవుతున్నారు. పెద్ది విడుదల.. అసలు విషయంలోకి వెళ్తే .. బుచ్చిబాబు సనా దర్శకత్వంలో రామ్ చరణ్ హీరోగా, జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటించిన చిత్రం పెద్ది. శివ రాజ్ కుమార్ , జగపతిబాబు , దివ్యేందు శర్మ తదితరులు కీలకపాత్రను పోషించిన ఈ సినిమా నిన్న రాత్రి ప్రీమియర్ షో లతో ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల అయింది.. సుకుమార్ రైటింగ్స్, మైత్రి మూవీ మేకర్స్ సమర్పణలో వృద్ధి సినిమాస్ బ్యానర్ పై వెంకట సతీష్ కిలారు నిర్మించిన ఈ సినిమా ప్రస్తుతం థియేటర్లలో సందడి చేస్తోంది. శ్రీవారిని దర్శించుకున్న జాన్వీ కపూర్.. అలాంటి ఈ సినిమా బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకోవాలని స్వామివారిని కోరుకోవడానికి జాన్వీ కపూర్ తిరుపతి వెళ్ళినట్లు తెలుస్తోంది. అయితే ఇక్కడ అందర్నీ ఆశ్చర్యపరిచే విషయం ఏమిటంటే.. ఆమె కాలినడకన స్వామి వారిని చేరుకుంది. అలిపిరి మెట్ల మార్గంలో నడుచుకుంటూ తిరుమలకు చేరుకుంది .మొత్తం 3,550 మెట్లు ఎక్కి స్వామి వారిపై తనకున్న భక్తిని చాటుకుంది. ముఖ్యంగా మెట్ల మార్గంలో జాన్వీ కపూర్ వీడియోలు వైరల్ అవుతున్నాయి. ఆ సమయంలో ఆమె సాధారణ గులాబీ రంగు ఎత్నిక్ సూట్ ధరించి కనిపించింది. పట్టు వస్త్రాలలో సంప్రదాయంగా.. తిరుమల చేరుకున్న జాన్వీ కపూర్ స్వామివారి దర్శనం అనంతరం బయటకు వచ్చింది. ఇక ఈమె లుక్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఇక అందులో సాంప్రదాయంగా పర్పుల్ కలర్ పట్టు చీరలో కనిపించి అందరి దృష్టిని ఆకర్షించింది. ముఖ్యంగా నడుముకు వడ్డానం పెట్టుకొని మెడకు చౌకర్ ధరించి తన అందాలను రెట్టింపు చేసుకుంది. మొత్తానికి అయితే జాన్వి కపూర్ లేటెస్ట్ లుక్ అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటుందని చెప్పవచ్చు.

సడన్ సర్ప్రైజ్ ఇచ్చిన మహేశ్వరి.. ఇకపోతే ఇక్కడ జాన్వి కపూర్ మాత్రమే కాదు ఆమె కుటుంబ సభ్యులు, ప్రముఖ హీరోయిన్ మహేశ్వరి కూడా జాన్వికపూర్ తో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. చాలా రోజుల తర్వాత మహేశ్వరి కూడా మీడియా కంట పడడంతో ఆమె అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇకపోతే జాన్వీ కపూర్ శ్రీవారిని దర్శించుకోవడం ఇదేమి మొదటిసారి కాదు.. ఆమె తల్లి పుట్టిన రోజు, అలాగే ఆమె పుట్టినరోజు సందర్భంగా కూడా తిరుమల శ్రీవారిని దర్శిస్తూ ఉంటుంది. మొత్తానికైతే జాన్వీ కపూర్ కోరిక నెరవేరాలని అభిమానులు ఆకాంక్షిస్తున్నారు.

## టెలివిజన్ రంగంలో వివాదాలు!






టెలివిజన్ రంగం నిరంతరం సరికొత్త కథనాలతో ప్రేక్షకులను అలరిస్తూనే ఉంది. కానీ తెరవెనుక జరిగే వివాదాలు సమాజంలో అంతకు మించి పెద్ద ఎత్తున చర్చకు దారి తీస్తున్నాయి. ప్రముఖ సీరియల్ –భాబీజీ ఘర్ పర్ హై– నిర్మాతలపై నటి శిల్పా షిండే చేసిన లైంగిక వేధింపుల ఆరోపణలు.. అటుపై చోటుచేసుకున్న పరిణామాలు బుల్లితెరపై తీవ్ర కలకలం రేపాయి. ఈ నేపథ్యంలో వీటిపై ప్రముఖ నటి హినా ఖాన్ స్పందించారు. తప్పుడు ఆరోపణలు చేయడం వల్ల సమాజంలో ఎలాంటి ప్రతికూల ప్రభావాలు ఉంటాయో? బహిరంగంగా వ్యక్తం చేయడం పరిశ్రమలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. శిల్పా షిండే సీరియల్ నిర్మాతపై చేసిన ఆరోపణలు ఒకానొక సమయంలో చట్టపరమైన, సామాజిక పరమైన చర్చలకు కేంద్రబిందువుగా మారాయి. మహిళా రక్షణకు సంబంధించిన చట్టాలను వృత్తిపరమైన విభేదాల కోసం ..వ్యక్తిగత కక్షల కోసం వాడుకోవడం సరైన పద్ధతి కాదనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఈ ఉదంతాన్ని ప్రస్తావిస్తూ,– హినా ఖాన్ తోటి నటి వైఖరిని తప్పుపట్టడం, ప్రచారం కోసం చట్టాలను ఆయుధాలుగా మార్చుకోకూడదని సూచించడం విశేషం. ఒక మహిళ తనపై జరిగిన అన్యాయాన్ని ఎదిరించడానికి చట్టాన్ని ఆశ్రయించడం ఎంతో అవసరమని.. అయితే అదే చట్టాన్ని అబద్ధపు ఆరోపణల కోసం వాడితే అది సమాజానికి ఎంతో హాని చేస్తుందని హినా ఖాన్ అభిప్రాయపడ్డారు. తప్పుడు కేసులు నమోదు చేయడం వల్ల భవిష్యత్తులో నిజంగానే వేధింపులకు గురై న్యాయం కోసం పోరాడే ఇతర మహిళల మాటలను సమాజం నమ్మే అవకాశం తగ్గుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యలు నిజమైన బాధితుల సుదీర్ఘ పోరాటాన్ని బలహీనపరుస్తాయని స్పష్టం చేశారు. చలనచిత్ర, టెలివిజన్ పరిశ్రమలలో నిర్మాతలు, నటీనటుల మధ్య వృత్తిపరమైన సంబంధాలు ఎంతో సున్నితమైనవి. విభేదాలు వచ్చినప్పుడు వాటిని చర్చల ద్వారా లేదా చట్టబద్ధమైన వేదికలపై పరిష్కరించుకోవాలి తప్ప నేరారోపణలను సులభంగా వాడటం వల్ల ఇండస్ట్రీ ప్రతిష్ట దెబ్బతింటుంది. హినా ఖాన్ చేసిన ఈ వ్యాఖ్యలు పరిశ్రమలోని పని వాతావరణంలో పరస్పర నమ్మకం, బాధ్యతాయుతమైన ప్రవర్తన ఎంత ముఖ్యమో అందరికీ గుర్తు చేస్తున్నాయి. సెలబ్రిటీలుగా సమాజంలో కోట్లాది మందిపై ప్రభావం చూపే వ్యక్తులు మాట్లాడే ప్రతి మాట, తీసుకునే ప్రతి నిర్ణయం ఎంతో బాధ్యతాయుతంగా ఉండాలి. ఒక నటిగా తోటి నటి చేసిన తప్పుడు విధానాన్ని నిర్భయంగా ప్రశ్నించడం ద్వారా హినా ఖాన్ సామాజిక బాధ్యతను చాటుకున్నారని చాలామంది విశ్లేషకులు భావిస్తున్నారు. పరిశ్రమలో కేవలం గ్రూపు రాజకీయాలకు ప్రాధాన్యత ఇవ్వకుండా నిజానిజాల వైపు నిలబడటం ఆరోగ్యకరమైన వాతావరణానికి సంకేతం. టెలివిజన్ రంగంలో ఇలాంటి వివాదాలు రేటింగులు, వ్యక్తిగత ప్రతిష్టల చుట్టూ తిరగకుండా, వ్యవస్థాగత మార్పులకు దారితీయాలి. చట్టాలను రక్షణ కవచాలుగా వాడుకోవాలే తప్ప ఇతరులను వేధించే ఆయుధాలుగా మార్చకూడదనే సందేశం ఈ వివాదం ద్వారా స్పష్టమవుతోంది. భవిష్యత్తులో ఇండస్ట్రీలో మరింత పారదర్శకమైన, సురక్షితమైన పని వాతావరణం ఏర్పడటానికి ఇలాంటి బహిరంగ చర్చలు, నిజాయితీతో కూడిన అభిప్రాయాలు ఎంతో దోహదపడతాయి.

## నెక్ట్స్ మూవీ.. ధనుష్ డెసిషన్ కు రీజనేంటి?



కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ మరోసారి తన ప్లాన్ తో వార్తల్లో నిలిచారు. నటుడిగా, దర్శకుడిగా, నిర్మాతగా, గాయకుడిగా ఆకట్టుకుంటున్న ఆయన ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. అయితే తాజాగా ఆయన తీసుకున్న నిర్ణయం కోలీవుడ్ లో హాట్ టాపిక్‌గా మారింది. ఇప్పటికే ప్రకటించిన ఓ ప్రాజెక్టును మరో నిర్మాణ సంస్థ నుంచి తన సొంత బ్యానర్ కు మార్చడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. కొన్ని నెలల క్రితం దర్శకుడు తమిళరసన్ పచ్చ ముత్తుతో కలిసి ధనుష్ కొత్త సినిమా చేయనున్నట్లు అఫీషియల్ అనౌన్స్మెంట్ వచ్చింది. లబ్బర్ పందు సినిమాతో దర్శకుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న తమిళరసన్.. ధనుష్ కెరీర్ లో 57వ చిత్రానికి దర్శకత్వం వహించనున్నట్లు ప్రకటన వెలువడింది. దీంతో ఆ ప్రాజెక్టుపై అభిమానుల్లో కూడా మంచి అంచనాలు ఏర్పడ్డాయి.ఆ సినిమాను మొదట డాన్ పిక్చర్స్ నిర్మించాల్సి ఉంది. హీరోయిన్ గా రుక్మిణి వసంత్, నటుడు విజయ్ కుమార్ కీలక పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. ఇప్పటికే ప్రీ ప్రొడక్షన్ పనులు పూర్తయ్యాయి. కథకు తగ్గట్టు పలు ప్రాంతాల్లో లొకేషన్ రికీ కూడా నిర్వహించినట్లు రీసెంట్ గా మూవీ టీమ్ తెలిపింది. త్వరలో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభమవుతుందని అందరూ భావించారు. అయితే అనూహ్యంగా ఆ ప్రాజెక్టుకు సంబంధించిన పలు విషయాలు వెలుగులోకి వచ్చాయి. డాన్ పిక్చర్స్ బ్యానర్ పై రూపొందాల్సిన కొన్ని సినిమాలు వివిధ కారణాలతో ఆలస్యం అవుతున్నాయని కోలీవుడ్ లో ప్రచారం జరుగుతోంది. ధనుష్–తమిళరసన్ సినిమా కూడా అదే పరిస్థితి ఎదుర్కొనే అవకాశాలు ఉన్నాయని వార్తలు వినిపించాయి. ఈ నేపథ్యంలో ధనుష్ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.సినిమా నిర్మాణ బాధ్యతలను తన సొంత సంస్థ వండర్ బార్ ఫిల్మ్స్ కు మార్చినట్లు సమాచారం. ప్రాజెక్ట్ లేట్ కాకుండా, అనుకున్న సమయానికి షూటింగ్ పూర్తి చేసి ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలన్న ఉద్దేశంతో ఆ నిర్ణయం తీసుకున్నారని తెలుస్తోంది. అయితే ధనుష్ కెరీర్ ను పరిశీలిస్తే.. కథల సెలక్షన్ లో ఆయన ఎంతో జాగ్రత్తగా వ్యవహరిస్తారన్న విషయం తెలిసిందే. ఇప్పటి వరకు కెరీర్ లో పలు కమర్షియల్ సినిమాలు కూడా చేసినప్పటికీ, స్ట్రాంగ్ కంటెంట్ ఉన్న కథలకు ఎప్పుడూ ప్రాధాన్యం ఇస్తుంటారు. అందుకే తమిళరసన్ చెప్పిన కథపై ఆయనకు పూర్తి నమ్మకం ఉందని, ప్రాజెక్టు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందుకు సాగాలనే ఉద్దేశంతో నిర్మాణ సంస్థను మార్చినట్లు ప్రచారం జరుగుతోంది.

## చరణ్ తప్ప ఎవరు న్యాయం చేయలేరేమో.. నేషనల్ అవార్డు గ్యారెంటీ?



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటించిన పాన్ ఇండియా మూవీ పెద్ది థియేటర్స్ లో సందడి చేస్తోంది. రిలీజ్ కు ముందు వరకు సినిమా కథ, బుచ్చిబాబు సనా దర్శకత్వం, స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్ వంటి విషయాలపై చర్చ జరిగినా.. సినిమా చూసిన తర్వాత ఎక్కువ మంది మాట్లాడుకుంటున్న విషయం మాత్రం రామ్ చరణ్ నటన గురించే. పెద్దిలో రామ్ చరణ్ కేవలం హీరోగా కనిపించలేదు.. పాత్రలో జీవించేశారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. సినిమా మొత్తం ఆయన తన పాత్రలో పూర్తిగా ఒదిగిపోయిన తీరు ప్రేక్షకులను ఆకట్టుకుంటోందని టాక్ వినిపిస్తోంది. ముఖ్యంగా సినిమాలోని పాత్ర కోసం ఆయన మేకోవర్, బాడీ లాంగ్వేజ్ పై పెద్ద ఎత్తున ప్రశంసలు వస్తున్నాయి. చరణ్ మల్టీపుల్ యాంగిల్స్ లో కనిపించారని ప్రేక్షకులు చెబుతున్నారు. కూలీగా కనిపించే సన్నివేశాల నుంచి స్పోర్ట్స్ ప్లేయర్ రోల్ వరకు ఆయన చూపించిన వేరియేషన్ సినిమాకు ప్రధాన బలంగా నిలిచిందనే అభిప్రాయం వినిపిస్తోంది. ముఖ్యంగా కుస్తీ బ్యాక్ డ్రాప్ లో వచ్చే సీన్స్ కోసం ఆయన హార్డ్ వర్క్ స్క్రీన్ పై క్లియర్ గా కనిపిస్తోందని అంటున్నారు. నిజానికి స్పోర్ట్స్ డ్రామాల్లో బాడీ చేంజ్ కు ఎంతో ఇంపార్టెన్స్ ఉంటుంది. ఆ విషయంలో రామ్ చరణ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నట్లు తెలుస్తోంది. కేవలం లుక్ మార్చుకోవడమే కాకుండా, పాత్రకు అవసరమైన ఎక్స్ప్రెషన్స్, వాకింగ్ స్టైల్, మాట్లాడే తీరు వంటి అంశాల్లోనూ భిన్నంగా కనిపించారని ప్రేక్షకులు పేర్కొంటున్నారు. అందుకే ఆ రోల్ నుమరో హీరో చేస్తే ఇదే ఎఫెక్ట్ వచ్చేదా అనే చర్చ సాగు తోంది.

Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma